ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
7
విశాఖపట్నం
జిల్లా వార్తలు
గురువారం 25 ఏప్రిల్ 2024



జన చేతనం
- కాంగ్రెసేతర పార్టీలకు మాడుగుల పట్టం
- చట్టసభల్లో సత్తా చాటిన మహిళలు
- ప్రచారంపై ఎండ ప్రతాపం!
10లో

జోరుగా నామినేషన్లు

ఒక్కరోజే విశాఖ పార్లమెంటు స్థానానికి ఎనిమిది మంది...

ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు 44 మంది



'పశ్చిమ' టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పెతకంశెట్టి గణబాబు



గాజువాక టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పల్లా శ్రీనివాసరావు

- 63 సెట్లు నామినేషన్లు దాఖలు
- పెతకంశెట్టి గణబాబు, పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేశ్‌బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ముత్తంశెట్టి, ఎంవీవీ, గుడివాడ అమర్‌నాథ్ నామినేషన్లు
- భారీ ర్యాలీలతో సందడి



బుధవారం కూటమి అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సందడి



సౌత్ జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్



భీమిలి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ పార్లమెంటు నియోజకవర్గంతోపాటు అసెంబ్లీ స్థానాలకు బుధవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం నామినేషన్ల దాఖలుకు చివరిరోజు కావడంతో పాటు బుధవారం మంచిరోజు కావడంతో పెద్దఎత్తున అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. బుధవారం ఒక్కరోజే విశాఖ పార్లమెంటు స్థానానికి ఎనిమిది మంది అభ్యర్థులు, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు 44 మంది అభ్యర్థులు 63 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల నామినేషన్లతో నగరంలో కోలాహలం నెలకొంది.

పార్లమెంటు స్థానానికి ఏడో రోజు బుధవారం ఎనిమిది నామినేషన్లు దాఖలు వచ్చాయి. ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ నుంచి మెట్ట రామారావు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నుంచి కొంగరాపు గణపతి, భారత చైతన్య యువజన పార్టీ నుంచి మురపాల అచ్యుతకిరణ్ బాలాజీ, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ నుంచి వాండ్రాసి నాగ సత్యనారాయణ, బ్లూ ఇండియా పార్టీ తరఫున మురాల అరుణశ్రీ, జై మహాభారత్ పార్టీ నుంచి గణపతి జగదీశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థులుగా కర్రి వేణుమాధవ్, గాదం అప్పల నరసింహఆనంద్‌లు పార్లమెంటు నియోజక వర్గ ఆర్‌వో, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు పత్రాలు అందజేశారు. బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ తరఫున పెదపెంకి శివప్రసాద్, భారతీయ రాష్ట్రీయ దళ్ నుంచి గుంటు దుర్గాప్రసాద్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున పొలమరశెట్టి సత్యవతి, సమాజ్‌వాదీ పార్టీ నుంచి జాలాది విజయకుమారి, వైసీపీ తరఫున బొత్స ఝాన్సీలక్ష్మి, బొత్స అనూష తరఫున కోలా గురువులు మరొక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఏడు అసెంబ్లీ స్థానాలకు 44 మంది నామినేషన్

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బుధవారం ... మిగతా 8వ పేజీలో



'తూర్పు' వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న ఎంవీవీ సత్యనారాయణ



పెందుర్తి జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పంచకర్ల రమేశ్‌బాబు

ఠారెత్తిస్తున్న ఎండలు

భారీగా హీట్ ఎగ్జాషన్ కేసులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

భానుడి భగభగలకు జనం ఠారెత్తిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది మార్చి మొదటి వారం నుంచే ఎండలు గట్టిగా ఉన్నాయి. ఏప్రిల్‌లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాడ్పులు కూడా వీస్తున్నాయి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల మధ్య ఎండలో తిరుగుతున్నవారు అనారోగ్యం బారినపడుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు.



- తీవ్రమైన అలసట, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలతో వైద్యుల వద్దకు...
- ఎండ బారినపడితే హీట్ స్ట్రోక్, హీట్ హైపర్ థైరాక్సియా బారినపడే ప్రమాదం
- జ్వరాలు కూడా...
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న నిపుణులు

హీట్ ఎగ్జాషన్...

గడిచిన కొద్దిరోజుల నుంచి హీట్ ఎగ్జాషన్ లక్షణాలతో వస్తున్నవారి సంఖ్య పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువగా బయట తిరిగేవారు, ప్రయాణాలు చేసేవారు, 50 ఏళ్లు పైబడినవారు హీట్ ఎగ్జాషన్ బారినపడుతున్నట్టు చెబుతున్నారు. వీరిలో తీవ్రమైన అలసట, నోరు ఎండిపోవడం, తల తిరగడం, శరీరం తేలిపోతున్నట్టు అనిపించడం, తలపోటు, వికారం, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. ఈ తరహా లక్షణాలు కనిపిస్తే తెల్లని వస్త్రం నీటిలో ముంచి శరీరాన్ని తుడవడం వల్ల మంచి ఫలితాన్ని రాబట్టవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

ఎండ తీవ్రతతో జ్వరాలు

ఎండ తీవ్రతతో జ్వరం బారినపడుతున్న వారి సంఖ్య పెరిగింది. 102 నుంచి 103 డిగ్రీల టెంపరేచర్, తీవ్రమైన అలసట, ఒళ్లంతా మంట వంటి లక్షణాలతో జ్వరాలు కనిపిస్తున్నాయి. ఈ తరహా కేసులు భారీగా వస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. కేజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగం ఓపీకి ఈ తరహా లక్షణాలతో రోజుకు 20 మందికిపైగా వస్తున్నట్టు వైద్యులు ... మిగతా 8వ పేజీలో

వద్దనాల్సింది పోయి.. వత్తాసు!

- ఏయూలో అచీవర్స్ డే నిర్వహణపై అధికారుల తీరు
- నిబంధనల ఉల్లంఘన కాదన్న జేసీ
- గతంలో ఇదే తరహా సమావేశంపై ఉత్తర్వులు వెనక్కి తీసుకున్న పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్

విశాఖపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా యంత్రాంగం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందా?...అంటే అవునన్న సమాధానమే వినిపిస్తోంది. ఆది నుంచీ వైసీపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఎన్నికల వేళ అధికార పార్టీకి మేలుచేసేలా మరో కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ నెల 26న అచీవర్స్ డే పేరుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రంగం సిద్ధంచేశారు. క్యాంపస్ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ సమావేశంలో నియామక పత్రాలు అందించనున్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహణ అధికార పార్టీకి మేలు చేస్తుందన్న వాదన ఉంది. దీనిపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఏయూ పాలకులు పట్టించుకోవడం లేదు. పైగా సమావేశానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఉందని చెబుతున్నారు. కాగా కొద్దిరోజుల కిందట పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ పాఠశాలల ముగింపు రోజున విద్యార్థులకు నివేదిక కార్డుల పంపిణీతోపాటు తల్లిదండ్రులతో విద్యార్థి కార్యకలాపాలు, పనితీరు చర్చించేలా పేరెంట్, టీచర్ సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో తన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు. ఉన్నతస్థాయి అధికారే ఎన్నికల నిబంధనల నేపథ్యంలో సమావేశాన్ని రద్దు చేయగా, ఏయూ అధికారులు మాత్రం పట్టుబట్టి మరీ నిర్వహించేందుకు కసరత్తు చేయడం విశేషం. కాగా ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు తూర్పు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ... మిగతా 8వ పేజీలో

అద్దె కార్యకర్తలు

రాజకీయ కూలీలకు డిమాండ్

- రోడ్‌షోలు, సభలు, ప్రచారం, ర్యాలీలు...
- కార్యక్రమం ఏదైనా జెండాలు మోసేది ఎక్కువగా వారే



- ఇప్పటివరకూ రూ.300 చొప్పున ఇస్తున్న నేతలు
- ఒకటి, రెండు నియోజక వర్గాల్లో రూ.వెయ్యి...
- ఇప్పుడు తమకూ అంతే మొత్తం ఇవ్వాలని డిమాండ్
- మరో గత్యంతరం లేక రూ.500 చొప్పున ఇవ్వడానికి పలువురు అభ్యర్థుల సమ్మతి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)


నగరంలో పనుల్లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలు, దినసరి కూలీలు ఎన్నికల పుణ్యమా అని నాలుగు మెతుకులు తినగలుగుతున్నారు. రాజకీయ పార్టీల ర్యాలీలు, ఊరేగింపులకు స్వచ్ఛందంగా వచ్చేవారు చాలా తక్కువగా ఉంటారు. దీంతో డబ్బులిచ్చి జనాలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి నేతలకు ఏర్పడింది. అయితే పోలింగ్ సమీపిస్తుండడంతో రాజకీయ కూలీలకు డిమాండ్ పెరిగింది. ఇప్పటివరకూ భోజనం పెట్టి ఒక మనిషికి రూ.300 చొప్పున ఇవ్వగా, ఇప్పుడు తమ కూలీ రేటు పెంచితేగానీ రాలేమని అంటుండడంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు.

పోలింగ్‌కు మరో 18 రోజులే గడువు ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థులంతా నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని తమ బల ప్రదర్శనకు ఉపయోగించుకుంటున్నారు. మరోవైపు తమ తమ పార్టీల పెద్దల సభలు, రోడ్‌షోలు జరుగుతుండడంతో వాటికి కూడా జనాలను తరలించాల్సిన పరిస్థితి. ఇంకొకవైపు ప్రతీరోజూ వార్డుల్లో నిర్వహించే ప్రచారం/సభలకు కూడా జనాలు అవసరం. కానీ రాజకీయ పార్టీల కార్యక్రమాలకు జనాలు స్వచ్ఛందంగా వచ్చే పరిస్థితి లేకపోవడంతో డబ్బులిచ్చి జనాలను తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వార్డు స్థాయిలో తమ పార్టీ నేతల ద్వారా స్థానికంగా ఉండే కాలనీలు, భవన నిర్మాణ కూలీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లి జనాలను తెచ్చుకుంటున్నారు. ఒక గంటపాటు ... మిగతా 8వ పేజీలో

స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ నిలుపుదల చేయండి

- కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ విజ్ఞప్తి
- వీలైతే సెయిల్‌లో విలీనం చేయాలని వినతి

ఎండాడ, ఏప్రిల్ 24: స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణను నిలుపుదల చేయాల్సిందిగా విశాఖపట్నం కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ బుధవారం కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గ్రాండ్ బే హోటల్‌లో మేధావుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం విషయంలో ఆంధ్రుల త్యాగాలను కేంద్రం గుర్తించాలని కోరారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన వారిలో చాలామందికి నేటికీ పునరావాసం కల్పించలేదంటూ, ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, వీలైతే సెయిల్‌లో విలీనం చేయాలని కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా నశించిందని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిని దోషులుగా చిత్రీకరించి నానాహింసలు పెడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో ఉత్తర నియోజకవర్గ కూటమి అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఏపీ తిరోగమనంలో ఉందన్నారు. ఇసుక, మాఫియా, లిక్కర్ మాఫియాలు విజృంభించి శాంతి భద్రతలకు విఘాతం కలిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, విశాఖ బీజేపీ అధ్యక్షులు రవీంద్రరెడ్డి, జనసేన నాయకురాలు ఉషాకిరణ్, పలు వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.



కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్. చిత్రంలో విష్ణుకుమార్‌రాజు ఉన్నారు.

పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జిగా గండి బాబ్జీ

- 'సౌత్'కు సీతంరాజు సుధాకర్
- 'నార్త్' ఎన్నికల కో-ఆర్డినేటరుగా నజీర్



గండి బాబ్జీ



సీతంరాజు సుధాకర్



మహ్మద్ నజీర్

విశాఖపట్నం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం సంస్థాగతమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకూ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న గండి బాబ్జీని పెందుర్తికి మార్చింది. అక్కడ ఇన్‌చార్జిగా ఉన్న బండారు సత్యనారాయణమూర్తి మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి నియామకం చర్చకు రాగా...తన కుమారుడు వంశీకి అవకాశం ఇవ్వాలని బాబ్జీ కోరారు. ఇదే సమయంలో జీవీఎంసీలో పార్టీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాస్ కూడా పెందుర్తి ఇన్‌చార్జి పదవి ... మిగతా 8వ పేజీలో



ప్రచార రథంపైనుంచి అభివాదం చేస్తున్న వంశీకృష్ణ, పక్కన ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తదితరులు



భారీ ర్యాలీగా వెళ్తున్న కూటమి శ్రేణులు

అట్టహాసంగా వంశీకృష్ణ నామినేషన్

- కూటమి శ్రేణుల భారీ ర్యాలీ
- కిటకిటలాడిన రహదారులు

మహారాణిపేట, ఏప్రిల్ 24: భారీ జనసందోహంతో వెళ్లి బుధవారం దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీల శ్రేణులు, అభిమానుల రాకతో రహదారులన్నీ కిటకిటలాడియి. పూర్ణామార్కెట్ నుంచి టర్నర్ చౌల్ట్రీ వరకు ఈ మూడుపార్టీ జెండాలు రెపరెపలాడాయి. ఈ నామినేషన్ పర్వంతో నియోజకవర్గంలో కూటమికి మంచి ఊపు, ఉత్సాహం వచ్చినట్లయింది. వంశీకృష్ణ శ్రీనివాస్ ఉదయం 9 గంటలకు పూర్ణామార్కెట్‌లోని దుర్గాలమ్మ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు. యువత, మహిళలు కోలాహలంగా నృత్యాలు చేస్తూ ముందుకుసాగారు. అభిమానులు వంశీకృష్ణకు గజమాలను వేశారు. మంగళవాయిద్యాలు, డప్పులు, సాముగరిడీలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రచారం హోరెత్తి పోయింది. విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మహ్మద్ నజీర్, సీతంరాజు సుధాకర్ తదితర లు ర్యాలీలో పాల్గొనడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెంచింది. ర్యాలీ పోలీసు బ్యారెక్స్, చిత్రాలయ, జగదాంబ జంక్షన్ మీదుగా టర్నర్ చౌల్ట్రీలోని తహసీల్దార్ కార్యాలయానికి సుమారు 11 గంటలకు చేరు కుంది. వంశీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ, జనసేన నాయకులు కందుల నాగరాజు, బొట్టా పరదేశీయాదవ్, శివ ప్రసాద్‌రెడ్డి, ఉరుకూటి నారాయణరావు, పలువురు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం

- ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు



ప్రచారంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: ఎన్నికల్లో వైసీపీకి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. గ్రేటర్ 44వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కొయిలాడ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎనభై అడుగుల రోడ్డులోని పుట్టబంగారమ్మ ఆలయం నుంచి బుధవారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపటనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ రానున్నది కూటమి ప్రభుత్వమని, దీంతో ప్రజలందరి కష్టాలు తీరనున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా నియంత పాలన సాగిందని, దీని వల్ల అన్ని వర్గాల ప్రజలు అనేక అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేనంతంగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఆర్థికంగా చాలా చితికిపోయారన్నారు. ప్రజల కన్నీళ్లు తుడవాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ప్రధానిగా నరేంద్రమోదీ కావాల్సి ఉందన్నారు. ప్రజల కష్టాలు తీరాంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేగా కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్, అక్కయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, వార్డు అధ్యక్షుడు కాళ్ల గౌరీశంకర్‌నాయుడు, బీజేపీ అధ్యక్షుడు ఎస్.రఘునాధ్, జనసేన అధ్య క్షుడు పడాల పరమేశ్, మళ్ల లక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

గ్రేటర్ 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్, సీతమ్మధార మండల అధ్యక్షుడు నాగడమూడి నానాజీ ఆధ్వ ర్యంలో రామకృష్ణనగర్ ప్రాంతానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం వారికి విష్ణుకుమార్‌రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. చెత్తపై పన్ను విధించి కష్టాలపాలు చేశారన్నారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, టీడీపీ అధ్యక్షుడు ముక్కా కిశోర్ కుమార్, జనసేన అధ్యక్షుడు బండి కన్నా, నాయకులు ఆవాల నారాయణ స్వామి, యాగాటి ఆదిలక్ష్మి, బొడ్డేటి రవికుమార్, కొప్పిశెట్టి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



విష్ణుకుమార్‌రాజు సమక్షంలో బీజేపీలో చేరికలు

రచయితలకు సామాజిక స్పృహ ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

సీతంపేట, ఏప్రిల్ 24: సామాజిక స్పృహతో రాసిన కథలు పాఠకుల మనస్సులో చెరగనిముద్ర వేస్తాయని సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ అన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లోని ఓ కళాశాలలో సహృదయ సంస్థ మంచి కథలు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ డీవీ సూర్యారావు మాట్లాడుతూ కథానికకు క్లుప్తత చాలా అవసరమన్నారు. కథల్లో మానవ జీవితం, వ్యక్తుల స్వభావం, ప్రాపంచిక సత్యాలు కనిపించాలని సూ చిం చారు. అనంతరం జరిగిన కథాకచేరిలో పలు స్ఫూర్తిదాయకమైన కథలు వినిపించారు. ఈ కార్యక్రమానికి డా క్టర్ సూరపనేని విజయకుమార్, రచయితలు సీహెచ్ చినసూర్యనారాయణ, డాక్టర్ కేవీఎస్ మూర్తి, కొత్తూరి రమణ, భాగవతుల సత్యనారాయణమూర్తి, అయ్యల సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్సు కిట్లు పంపిణీ



చిన్నారులతో అతిథులు, ఫుట్‌బాల్ సంఘ ప్రతినిధులు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 24: ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న ఎస్ఆర్‌కేఎఫ్‌సీ, ఎస్‌కేఆర్‌ఎఫ్‌సీ, సాగర్ సాకర్స్ ఫుట్‌బాల్ క్లబ్‌ల చిన్నారి క్రీడాకారులకు టెంజెంట్ ఇండియా సంస్థ బుధవారం స్పోర్ట్సు కిట్స్‌ను పంపిణీ చేసింది. సంస్థ ప్రతినిధులు రజనీ, అమిత్ విర్కూరి, సుష్మిత ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు షూస్, క్రీడా దుస్తులు, ఫుట్‌బాల్స్ అందజేశారు. క్రీడలతోపాటు చదువులో శ్రద్ధ చూపించి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థా నం ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఎం.అశోక్‌కుమార్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు ఎస్‌జీ రామకృష్ణ, శేషమోహన్ (బుజ్జి), మల్లేష్, సతీష్, అత్తిలిబాబు, త్రినాధ్, స్టార్ ఫ్లెక్సీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

51వ వార్డులో వైసీపీ ప్రచారం

మాధవధార, ఏప్రిల్ 24; గ్రేటరు 51వవార్డు కళింగ నగర్‌లో వైసీపీ ప్రచారం జరిగింది. కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ ఆధ్వర్యంలో కళింగనగర్ 242 ఎన్నికల బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం చేశారు. వార్డు నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రచారంలో ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా కేకే రాజుని, విశాఖ ఎంపీగా బొత్స. ఝాన్సీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ పాలనలోనే విశాఖ, రాష్ట్రం ప్రగతి సాధిస్తుందన్నారు.

28న భువనేశ్వరికి ఆదివాస మహోత్సవం



డాబాగార్డెన్స్, ఏప్రిల్ 24: డాబాగార్డెన్స్‌లోని భువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో ఈ నెల 28న ఆదివారం అమ్మవారికి వేప ఆకులతో ఆదివాస మహోత్సవం నిర్వహించనున్నట్టు పీఠం నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. ఆరోజు ఆదివాస మహోత్సవానికి భక్తులంతా హాజరై అమ్మవారిని దర్శనం చేసుకోవాలన్నారు. భక్తులే స్వయంగా పూజలు నిర్వహించుకోవచ్చునన్నారు.

నేడు వీవీ లక్ష్మీనారాయణ నామినేషన్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: జై భారత్ పార్టీ తరపున ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణ అభిమానులు, మద్దతుదారులతో కలిసి సాయిబాబా ఆలయం మీదుగా సీతమ్మధారలోని ఎమ్మార్వో ఆఫీసు వరకు పాదయాత్ర ద్వారా చేరుకున్న అనంతరం నామినేషన్ దాఖలు చేస్తారు.

28న ఉచిత సంగీత శిక్షణకు ఎంపికలు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: కర్ణాటక సంగీతం, గాత్ర, వాయిద్య విభాగాలు, వేద అభ్యాసాల్లో ఉచిత శిక్షణ తరగతుల కోసం ఈ నెల 28వతేదీన ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎంపిక కార్యక్రమాన్ని తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఈకే సంస్కృతి సదన్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు సంగీత జనకులం అధ్యక్షుడు ఇంద్రగంటి కాశీప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణలో చేరదలిచేవారు ఆ రోజు పూర్తి చేసిన దరఖాస్తులతో రావాలన్నారు. ప్రముఖ సంగీత విద్వాంసులు, దివంగత కులపతి ఐవీఎల్ఎన్ శాస్త్రి కుమారుడు కాశీప్రసాద్ వెంకట రమణి ప్రసాద్ దంపతుల నేతృత్వంలో సంగీత ఉపాధ్యాయులు లక్ష్మి, శారదాసుబ్రహ్మణ్యం శిష్యులతో నాలుగు విభాగాలుగా విభజించి ఈ సంగీత తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్త్రీ, పురుష బేధం లేకుండా కుల, మతాలకతీతంగా అన్ని వయస్సుల వారు ప్రవేశానికి అర్హులన్నారు. వివరాలకు 9398314502, 8985334724 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

బీజేపీలో చేరిన మజ్జి దంపతులు

మహారాణిపేట, ఏప్రిల్ 24: ఉత్తర నియోజకవర్గం 24వ వార్డుకి చెం దిన మజ్జి ఉమామహేశ్వరరెడ్డి, దుర్గా ప్రసన్న లక్ష్మి దంపతులు వైసీపీనుంచి బీజేపీలో చేరారు. బుధవారం బీచ్‌రోడ్డులో హోటల్ తాజ్‌లో నిర్వ హించిన సమావేశంలో బీజేపీ నాయకులు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మజ్జి దంపతులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విశాఖలో పార్టీ బలోపే తానికి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణు కుమార్ రాజు. ఎంపీ టీడీపీ అభ్యర్థి శ్రీ భరత్, బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అపహాస్యం

- 'ఉత్తర' పరిధిలో శిలాఫలకాలపై తొలగిన ముసుగు



51వవార్డులో బయటకు కనిపిస్తున్న శిలాఫలకం

మురళీనగర్, ఏప్రిల్ 24; ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అపహాస్యానికి గురవుతోంది. నోటిఫికేషన్ కొద్ది రోజుల ముందు ప్రతి వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభంపేరిట శిలా ఫలకాలు వేశారు. కొన్నిచోట్లే పనులు జరుగుతున్నాయి.మిగిలిన వాటిపై ఎన్నికలకోడ్ వెలువడిన మొదటి వారంలో హడావిడిగా న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను వెనక్కి తిప్పి టేప్ వేసి వదిలేశారు. ఇప్పుడు ఎండల ప్రభావానికి ఈ టేపులు ఊడిపోయి, నాయకుల ఫొటోలు, పేర్లు ఉన్న శిలాఫలకాలు కానవస్తున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్నాయి. 51వవార్డు మాధవధార ఉడాకాలనీ బస్టాపు పక్కనే గ్యాస్ గొడౌన్ రోడ్డులో వేసిన ఫలకం ఈ విధంగా దర్శనమిస్తోంది. ఇక ఎన్నికల విధులు చూస్తున్న అధికారులకు ఇది కానరాకపోవడం విశేషం. అయితే, ఎన్నికల నియమావళి మేరకు ఈ శిలాఫలకాలు కనిపించకుండా కప్పాల్సింది.

తారెత్తిస్తున్న ఎండలు

... 7వ పేజీ తరువాయి

చెబుతున్నారు. వీరిలో ఎక్కువగా మధ్య వయస్కులు ఉంటున్నారు.

మరింత ప్రమాదం

ఎండలో పనిచేసేవాళ్లు, ఫీల్డ్‌లో ఉండేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున హీట్ స్ట్రోక్, హీట్ హైపర్ థైరాక్సియా వంటి వాటి బారినపడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. హీట్ స్ట్రోక్ బారినపడిన వారిలో 102 డిగ్రీల జ్వరం, నోరు ఎండి పోవడం, ఒంటిపై చెమట పట్టకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తిని ఆస్పత్రికి తీసుకు వెళ్లడం చాలా ముఖ్యం. ఇక హీట్ హైపర్ థైరాక్సియాలో తీవ్రమైన జ్వరం ఉంటుంది. 105 నుంచి 106 డిగ్రీల జ్వరంతోపాటు గుండె, నాడి అసాధారణ రీతిలో కొట్టుకోవడం, శ్వాస తక్కువగా తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తలపోటు, వికారం, వాంతులు వంటి లక్షణాలుంటాయి. ఇది అత్యంత ప్రమాదకరంగా గుర్తించి ఆస్పత్రిలో చేర్పించాలి. లేకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది.

జాగ్రత్త అవసరం..

ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండడంతోపాటు ఉక్కపోత వేధిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరం. ఎక్కువ నీటిని తాగాలి. కాటన్ వస్త్రాలు ధరించాలి.

వీలైనంత ఎక్కువ నీటిని తాగాలి
- డాక్టర్ సోమయాజులు, జనరల్ ఫిజీషియన్

ఎండ తీవ్రత, ఉక్కపోతతో జ్వరం, హీట్ ఎగ్జాషన్ బారినపడుతున్న వారి సంఖ్య పెరిగింది. మధ్య వయస్కుల్లో ఎక్కువగా ఈ సమస్య కనిపిస్తోంది. ఎండలో తిరగడం, సుదూర ప్రాంతాలు ప్రయాణం తరువాత ఈ తరహా ఇబ్బందులకు గురికావడం కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం 10 గంటల తరువాత బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. చిన్నారులు, వృద్ధులు విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉండేలా చూసుకోవాలి. వీలైనంత ఎక్కువ నీటిని తాగాలి.

128 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ఆచార్యులు

సాగర్‌నగర్, ఏప్రిల్ 24 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంసీఏ, తదితర కోర్సులు అభ్యసిస్తున్న 128 మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైనట్టు గీతం కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సీనియర్ మేనేజర్ ప్రభారాజమహంతి తెలిపారు. ఎంపికైన వారిలో కొందరు రూ. 14. 25 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. లారెస్ బయో, విరజాన్, జిందాల్ బయోసిస్, ఏడీపీ, ఎక్సెంచూర్, అర్జెన్ లైఫ్ సైన్స్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ ఇమ్యునాలజీ, బయోలాజికల్-ఇ, స్టెరైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిపాయని చెప్పారు. ఉద్యో గాలు పొందిన వారిని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ డాక్టర్ కేఎస్ కృష్ణ, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజులు అభినందించారు.

మళ్లింపు మార్గంలో పలు రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 24: వివిధ కారణాల దృష్ట్యా పలు రైళ్లను మళ్లింపు మార్గంలో నడిపించనున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు.

వయా విజయనగరం, రాయగడ, రాయపూర్, నాగపూర్ మీదుగా...

ఈనెల 28 నుంచి వచ్చే నెల ఐదు వరకు విశాఖ-న్యూఢిల్లీ ఏపీ ఎక్స్ ప్రెస్ , తిరుగు ప్రయాణంలోని న్యూఢిల్లీ-విశాఖ ఏపీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 నుంచి వచ్చే 15 వరకు, మే 15 నుంచి 21 వరకు; విశాఖ-గాంధీధాం వీక్లీ ఎక్స్‌ప్రెస్ మే 2, 9, 16, తిరుగు ప్రయాణంలోని గాంధీధాం-విశాఖ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 5, 19న; పూరి-వోకా ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 5, 19న, తిరుగు ప్రయాణంలో వోకా-పూరి ఎక్స్‌ప్రెస్ మే 1, 8, 15న; విశాఖ-నిజాముద్దీన్ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 3, 6, 10, 17న, తిరుగు ప్రయాణంలోని నిజాముద్దీన్-విశాఖ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 1, 5, 8, 15, 19న వయా విజయనగరం, రాయగడ, రాయపూర్, నాగపూర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా..

ఈనెల 28 నుంచి మే ఐదువరకు, అలాగే మే 15 నుంచి 21 వరకు విశాఖ-ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్, తిరుగు ప్రయాణంలోని ఎల్‌టీటీ-విశాఖ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 నుంచి మే ఐదు వరకు, అలాగే మే 15 నుంచి 21 వరకు; షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ మే 2, 3, 8, 9, 20, 21న, తిరుగు ప్రయాణంలోని హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ మే 3, 4, 9, 10, 21, 22న; సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 21న వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా నడుస్తాయి. ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ మే 2, 3, 8, 9, 20, 21న, తిరుగు ప్రయాణంలోని భువనేశ్వర్-ముంబాయి ఎక్స్‌ప్రెస్ మే 2, 3, 8, 9, 20, 21న; సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 6, 20న, తిరుగు ప్రయాణంలోని షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 30, మే 7, 21న; షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మే 8న, తిరుగు ప్రయాణంలోని సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ మే 10న వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఇక, యశ్వంత్‌పూర్-టాటానగర్ ఎక్స్‌ప్రెస్ మే 5, 19న వయా విజయవాడ, గుంటూరు, నంద్యాల, గుంతకల్లు, బ్యాలరీ మీదుగా నడుస్తుంది. భువనేశ్వర్-ముంబాయి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు మే ఐదు నుంచి 20 వరకు, విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌కు మే 9నుంచి 21 వరకు మధిర స్టేషన్‌లో హాల్ట్ ఉండదు.

అబిద్‌నగర్‌లో అరకొరగా నీటి సరఫరా



వీధి కొళాయి నుంచి వస్తున్న సన్నధార

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: ఏటా గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్‌లో నీటి ఎద్దడి నెలకొంటోంది. ప్రస్తుతం జీవీఎంసీ సరఫరా చేసే వ్యక్తిగత ఇళ్ల కొళాయిలు, వీధి కొళాయిల నుం చి నీటి ధార సన్నగా రావడంతో ఆ ప్రాంతాల్లోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిందె నిండాలంటే చాలా సమ యం పడుతోందని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి నీటి సరఫరా అధికారులు కనీసం చొరవ చూపడలేదని ఆరోపిస్తున్నారు. మరీ గట్టిగా నిలదీస్తే తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్న పేర్కొంటున్నారు. ఆ తర్వాత షరా మామూలే. దీంతో తాగునీటికి కటకటలాడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొళాయిల నుంచి వస్తున్న సన్నధారను పెద్దగా వచ్చేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సెయింట్ జోసెఫ్‌లో డిగ్రీలో కొత్త కోర్సులు

జ్ఞానాపురం, ఏప్రిల్ 24: స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీస్థాయిలో ఈ ఏడాది నుంచి బ్యాచులర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఇప్పటికే అగ్రికల్చర్ బీఎస్సీ, బీఏ, బీబీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు, ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఇస్తున్నామన్నారు.

జోరుగా నామినేషన్లు

... 7వ పేజీ తరువాయి

44 మంది 63 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తూర్పు నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా ముళ్లపూడి వీరవెంకట సత్యనారాయణ (ఎంవీవీ సత్యనారాయణ) రెండు సెట్లు, ముళ్లపూడి నాగజ్యోతి రెండు సెట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇ.హైమావతి ఒక సెట్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి డాక్టర్ గణపతి కొంగరపు, స్వతంత్ర అభ్యర్థిగా బర్ల అప్పల పద్మాకర్, బహుజన సమాజ్‌వాదీ పార్టీ నుంచి ఇ పీటర్ జోసెఫ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్తుల శ్రీనివాసరావు, గుత్తుల మోనిక ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. భీమిలికి వైసీపీ నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాలుగు సెట్లు, ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి రెండు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఎల్లిపిల్లి అనిల్‌కుమార్, ప్రజాప్రస్థానం నుంచి దాసరి లక్ష్మి సంధ్య, స్వతంత్ర అభ్యర్థులుగా నొక్కల సూర్యప్రకాశ్, ఏలూరు ధర్మావతి, సమాజ్‌వాదీ పార్టీ నుంచి చోడిపల్లి రాజు ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి గంటా శ్రీనివాసరావు తరపున మరొక సెట్ అందింది. ఉత్తర నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా కమ్మిల కన్నపరాజు రెండు సెట్లు, కమ్మిల సుమ, స్వతంత్ర అభ్యర్థులుగా చింతల మల్లికార్జునరావు, వడ్డి శిరీష, ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి కందుల బాలాజీ ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దక్షిణ నియోజక వర్గానికి జనసేన పార్టీ నుంచి చెన్నుబోయిన శ్రీనివాసరావు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా చెన్నబోయిన పద్మజ ఒక సెట్, వైసీపీ నుంచి వాసుపల్లి ఉషారాణి రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బి.రోహిత్‌కుమార్‌జైన్ ఒక సెట్, బహుజన సమాజ్‌వాదీ పార్టీ నుంచి కదిరి రాము రెండు సెట్లు, భారతీయ రాష్ట్రీయ దళ్ అభ్యర్థిగా గుంటు దుర్గాప్రసాద్, ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి బురు శ్రీనివాసరావు ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.పెందుర్తి నియోజక వర్గానికి జనసేన పార్టీ అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబు మూడు సెట్లు, పంచకర్ల వెంకటేశ్వరరావు ఒక సెట్, పంచకర్ల మహలక్ష్మి ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నుంచి బంగిరి రమణ, స్వతంత్ర అభ్యర్థిగా వడ్డాది ఉదయ్‌కుమార్ ఒక సెట్ దాఖలు చేశారు. గాజువాక నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ నుంచి పల్లా శ్రీనివాసరావు మూడు సెట్లు, వైసీపీ నుంచి గుడివాడ అమర్‌నాథ్ రెండు సెట్లు, రంగూరి హిమగౌరి రెండు సెట్లు, లోక్‌తాంత్రిక్ జనతా పార్టీ నుంచి తోట అక్కయ్య రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా గవర రోహిణికుమారి ఒక సెట్ సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గానికి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పీవీజీఆర్ నాయుడు మూడు సెట్లు, పెతకంశెట్టి మౌర్య సింహ ఒక సెట్, వైసీపీ నుంచి ఆడారి మాలతి, స్వతంత్ర అభ్యర్థిగా పిళ్లా రమాకుమారి, సమాజ్‌వాదీ పార్టీ నుంచి వెలగాడ రవికుమార్, స్వతంత్ర అభ్యర్థిగా జమ్మి పార్వతి ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

అద్దె కార్యకర్తలు

... 7వ పేజీ తరువాయి

జెండా పట్టుకుని నిలబడడమో, సభకు హాజరై కూర్చుని వెళ్లిపోవడమో అయితే మనిషికి రూ.200 ఇచ్చేలా ఒప్పందం చేసుకుంటున్నారు. అదే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు లేదంటే మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ ఉండాల్సి వచ్చినా, ర్యాలీలో తిరగాల్సి వచ్చినా రూ.500 ఇస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అయితే అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ఇలాంటి వారికి ఏకంగా రూ.వెయ్యి వరకూ ఇస్తున్నారు. ఒకేసారి అందరికీ అద్దె కార్యకర్తల అవసరం రావడంతో ప్రచారంలో పాల్గొనే కూలీలకు డిమాండ్ పెరిగిపోయింది. కాసేపు కూర్చొని వచ్చేయడం లేదంటే జెండా పట్టుకుని రెండు, మూడు గంటలు నినాదాలు చేయడం చేస్తే రూ.300 నుంచి రూ.500 వరకూ వస్తుండడంతో రాజకీయ కూలీలు కూడా అలాంటి కార్యక్రమాలకు ఆసక్తి చూపుతున్నారు. ఏ పార్టీవాళ్లు పిలిస్తే ఆపార్టీ జెండా పట్టుకుని నినాదాలు చేస్తున్నారు. జనాలను సమీకరించే బాధ్యతను పార్టీ ముఖ్య నేతలు కాకుండా వార్డు స్థాయిలోని చోటా నేతలు, కార్పొరేటర్లకు అప్పగిస్తున్నారు. వార్డు నుంచి ఎంతమందిని తీసుకురావాలని చెబితే అంతమందిని నేతలు తీసుకువెళుతున్నారు. ఇదిలావుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత రాజకీయ కూలీలకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. ఒకవైపు ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారానికి, మరోవైపు నామినేషన్ ర్యాలీ/ఊరేగింపులో పాల్గొనేందుకు జనాలను సమీకరించాల్సిన పరిస్థితి. దీంతో ఒకే సమయంలో వేర్వేరు కార్యక్రమాలు ఉండడంతో రాజకీయ కూలీలు ఎటు వెళ్లాలో తేల్చుకోలేని పరిస్థితిలో పడ్డారు. అయితే ఈ పరిస్థితిని కూలీలు కొందరు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకూ ఇస్తున్న రూ.300 అయితే తాము రాలేమని, ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇబ్బందిపడాల్సి వస్తోందని, తమకు ఫలానా నియోజకవర్గంలో ఇస్తున్నట్టుగా రూ.వెయ్యి ఇస్తేనే వస్తామంటూ స్పష్టంచేస్తున్నారు. ఒకేసారి అంత మొత్తం పెంచేయడంతో వార్డు స్థాయి నేతలు, కార్పొరేటర్లు విషయాన్ని తమ నేతలకు వివరిస్తున్నారు. ఎన్నికల ఖర్చు పెరిగిపోయిందనే బాధలో ఉన్న తమకు మరింత భారం పెరిగిపోతోందంటూ లబోదిబోమంటున్నారు. అయినప్పటికీ జన సమీకరణలో వెనుకబడితే ఓటింగ్‌పై ప్రభావం చూపుతుందనే భయంతో వారు అడిగినంత కాకుండా రూ.500 ఇచ్చేందుకు సమ్మతిస్తున్నారు. ఏదిఏమైనా ఎన్నికలు రాజకీయ పార్టీల నేతల తలరాతను ఎలా మార్చుతాయోగానీ, పనుల్లేక ఇబ్బందిపడుతున్న కూలీలకు మాత్రం ఉపాధి కల్పించాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జిగా గండి బాబ్జీ

... 7వ పేజీ తరువాయి

ఆశించారు. కానీ చివరకు బాబ్జీని నియమిస్తూ బుధవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. ఇక ఇటీవల పార్టీలో చేరిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్‌ను విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. విశాఖ దక్షిణ టికెట్ ఆశించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్‌ను ఉత్తర నియోజకవర్గం ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా నియమించారు. ప్రస్తుతం ఉత్తర నియోజకవర్గానికి పార్టీ నుంచి ఇన్‌చార్జి ఎవరూ లేకపోవడంతో నజీర్‌కు ఎన్నికల నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

వద్దనాల్సింది పోయి.. వత్తాసు!

... 7వ పేజీ తరువాయి

వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అనుమతి ఇచ్చారు. అంతేకాకుండా దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై ఆయనే స్పందిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీమ్/వీడియో సర్వైలెన్స్ టీమ్ పర్యవేక్షణలోనే అచీవర్స్ డే నిర్వహిస్తారని, ఈ కార్యక్రమ నిర్వహణ ఎన్నికల ప్రవర్తన నియామావళిని ఉల్లంఘించడం కిందకు రాదని పేర్కొన్నారు.



వైసీపీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



91వ వార్డు జయప్రకాశ్ నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి

'పశ్చిమ'ను ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతా..

జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు

వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, ఏప్రిల్ 24: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, అందువల్లే వివిధ పార్టీలకు చెందిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరుతున్నారని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. 59వ వార్డు పరిధి కొత్తనక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్న సంగతి ప్రజలందరికీ తెలుసునన్నారు.

టీడీపీతో పాటు కూటమి అభ్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలందరూ గమనిస్తు న్నారని, అందుకే ఆయా పార్టీలకు రోజురోజుకు ఆదరణ తగ్గుతుందన్నారు. 'పశ్చిమ' సమన్వయ కర్తగా ఉన్నప్పుడే తాను ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను,విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

ఈ సందర్భంగా వార్డు పరిధిలోని వాయుపుత్రకాలనీకి చెందిన పలువురు వైసీపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు వేసి ఆడారి ఆనంద్‌కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజక వర్గ పరిశీలకురాలు పీలా ఉమారాణి, వైఎస్సార్‌టీయూసీ 'పశ్చిమ' అధ్యక్షుడు పుర్రె సురేశ్ యాదవ్, పార్టీ వార్డు అధ్యక్షుడు రేవల సత్యనారాయణ, నాయకులు పుర్రె అప్పారావు, మీసాల పెంటారావు, తదితరులు పాల్గొన్నారు.

91వ వార్డులో 'ఆడారి' సతీమణి మాలతి ప్రచారం

గోపాలపట్నం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన సతీమణి మాలతి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 91వ వార్డు పరిధి జయప్రకాశ్‌నగర్, మేధరవీధి, గణేశ్ నగర్ ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ కన్వీనర్‌గా ఆడారి ఆనంద్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులను ఆమె వివరించారు. ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను గెలిపిస్తే 'పశ్చిమ'ను మరింతగా అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో జీవీఎంపీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీలో చేరిన వారితో పల్లా శ్రీనివాసరావు, తదితరులు

కోలాహలంగా 'పల్లా' నామినేషన్

తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాజువాకలో భారీ ర్యాలీ

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు: టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 24: తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర పల్లా శ్రీనివాసరావు నామినేషన్ కార్యక్రమం బుధవారం కోలాహలంగా సాగింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉదయం ఎనిమిది గంటలకే పాత గాజువాకలోని టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి పల్లా శ్రీనివాసరావు పాత గాజువాకలోని కుంచుమాంబ ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో భారీ ర్యాలీగా సినిమా హాల్ జంక్షన్, కొత్త గాజువాకకు చేరుకుని తిరిగి అదే మార్గంలో పాత గాజువాక నుంచి వంటిళ్ల జంక్షన్, జగ్గు జంక్షన్ మీదగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. దారిపొడవునా జై చంద్రబాబు, జై మోదీ, జై పవన్ అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

అనంతరం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో ఈఆర్వోకు పల్లా శ్రీనివాసరావు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని బీజేపీ గాజువాక కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు, జనసేన ఇన్‌చార్జి కోన తాతారావు,నాయకుడు వెన్నెల ఈశ్వరరావు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావులు బలపరిచారు. ర్యాలీలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, బొండా జగన్, మొల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాస్, పులి వెంకటరమణారెడ్డి, నల్లూరు సూర్యనారాయణ, బలగ బాలునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు

వైసీపీకి ఇవే చివరి ఎన్నికలని, ఆ పార్టీకి సమాధి కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వెల్డింగ్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ అధ్యక్షుడు చట్టి అప్పారావు (బాబు) నేతృత్వంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి పల్లా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో వైసీపీ మేతలు (నేతలు) తప్ప ఏ ఒక్కరూ బాగుపడలేదని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. దుర్మార్గ, ప్రజావ్యతిరేక విధానాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడి అన్ని వర్గాల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ చేసిందేమీ లేదని మండిపడ్డారు. అభివృద్ధిలో రాష్ట్రం ఇరవై ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దగా పడిన రాష్ట్రం గాడిలో పడాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు దేశంలోనే మన రాష్ట్రం అభివృద్ధిలో పోటీ పడేదని, ఇప్పుడు అప్పుల్లో, గంజాయిలో, అవినీతిలో అగ్రగామిగా ఉందని విమర్శించారు. నాయకులు చట్టి గోపి, శంకరరావు, మురళీదేవి, రామలక్ష్మి పాల్గొన్నారు.



శ్రీవారికి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 24: జీవీఎంసీ 87వ వార్డు పరిధి రాజులపాలెంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఇందులో భాగంగా సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, హోమాలు, చక్రస్నానం,శ్రీవారి రథోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం శ్రీవారిని పురవీధుల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు. పలువురు మహిళలు అన్నమాచార్యుని భక్తి గీతాలను ఆలపించారు. ఆలయ కమిటీ ప్రతనిధులు యూవీ కాశీ రాజు, బి.అశోక్‌కుమార్ రాజు, శ్రీనివాస వర్మ, కృష్ణంరాజు, వరహాలబాబు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

పెదగంట్యాడ, ఏప్రిల్ 24: పెదగంట్యాడ సబ్ స్టేషన్ పరిధిలో వైర్లపై వేలాడుతున్న చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పెదగంట్యాడ మెయిన్ రోడ్డు, నెల్లిముక్కు, గొడ్డువానిపాలెం, నీలాపువీధి, సీతానగరం, దుర్గవానిపాలెం, హెచ్‌బీ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

గోపాలపట్నం: నరసింహనగర్, ఇందిరానగర్, చంద్రనగర్ ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వివిధ ప్రాంతాలకు విదుత్ సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ జోన్-3 ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా గోపాలపట్నం బంక్ ఏరియా, ఇందిరానగర్, నరసింహనగర్, గణేశ్‌నగర్, గోపాలపట్నం మెయిన్ రోడ్డు ఏరియా, లక్ష్మీనగర్, సుసర్ల కాలనీ, లక్ష్మీనగర్ ఎఫ్-బ్లాక్, ఏపీఎస్‌ఈబీ కాలనీ, సీతారామరాజు నగర్, ఆదర్శనగర్, చంద్రనగర్, సంతోశ్‌నగర్, ఎల్లపువానిపాలెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి తమకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

తుంగ్లాంలో గాయత్రి హోమం



సత్యసాయి మందిరంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 24: తుంగ్లాంలోని సత్యసాయి మందిరంలో భెల్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గాయత్రి హోమం, లలితాసహస్రనామార్చన కార్యక్రమాన్ని 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. వేదపండితులు గాయత్రి హోమం నిర్వహించగా, పలవుఉరు మహిళలు లలితాసహస్రనామార్చన చేశారు. పూజాది కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ కొల్లి వెంకటరావు, బి.నందేశ్వరరావు, సాయిధర్మ, కె.పద్మ. తదితరులు పాల్గొన్నారు.

నర్సింగబిల్లి అమ్మవారి వార్షికోత్సవం

వేపగుంట, ఏప్రిల్ 24: నాయుడుతోట రవినగర్‌లోని నర్సింగబిల్లి అమ్మవారి ఎనిమిదో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు, మాజీ మంత్రి బండారు తనయుడు అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపారు. మధ్యాహ్నం చేపట్టిన అన్న సమారాధనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, మాజీ కార్పొరేటర్ రాపర్తి శైలజ, స్థానిక నాయకులు పి.పార్వతి, కె.నూకరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు సత్కారం

అగనంపూడి, ఏప్రిల్ 24: అగనంపూడి, పినమడక జెడ్పీ హై స్కూళ్లలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం స్థానిక ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గెద్దాడ రమేశ్, కె.అప్పారావు, బి.సత్యనారాయణ, జి.పద్మావతి,చందు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



ర్యాలీలో ప్రజలకు నమస్కారం చేస్తున్న పంచకర్ల రమేశ్‌బాబు

గెలిపిస్తే పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తా

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు

పెందుర్తి, ఏప్రిల్ 24: జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్ బాబు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసులో ఈఆర్వో శేషశైలజకు నామినేషన్ పత్రాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, గండి బాబ్జీ, టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, బీజేపీ ఇన్‌చార్జి సీఎం శ్రీనివాసులనాయుడు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ముందుగా పంచకర్ల వెంకటాద్రి ఆలయానికి విచ్చేసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేపగుంటలోని శ్రీకృష్ణదేవరాయులు సామాజిక భవనం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీతో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తానన్నారు. దీనిపై ఇప్పటికే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లతో అధ్యయనం చేశానన్నారు. పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తానని బీరాలు పలికి ఎమ్మెల్యే అయ్యాక చేతులెత్తేసిన వైసీపీ అభ్యర్థి ఏమి ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.

ప్రత్యేక ఆకర్షణగా హైపర్ ఆది

పంచకర్ల నామినేషన్ కార్యక్రమంలో 'జబర్దస్త్' ఫేమ్, సినీ నటుడు హైపర్ ఆది ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన తనదైన శైలిలో జగన్‌పై పంచ్‌లు వేశారు. ఇంట్లోని సొంత అక్కాచెల్లెళ్లను రోడ్డుపాలు చేసిన జగన్ ప్రజలకు ఇంకేం చేస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, కార్పొరేటర్లు పీలా శ్రీనివాసరావు, సేనాపతి శంకరరావు, రెడ్డి నారాయణరావు, అయిత సింహాచలం, వేగి పరమేశ్వరరావు, పైల జగన్నాథం, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులుగా చేస్తాం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలందరికీ లక్షాధికారులుగా చేస్తామని జనసేన 'పెందుర్తి' అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. పెందుర్తిలో జనసేన,టీడీపీ, బీజేపీలకు చెందిన మహిళా కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ మహిళలే విజయసారథులన్నారు. మహిళలను వంచించిన జగన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, అనకాపల్లి ఎంపీగా అభ్యర్థిగా సీఎం రమేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



మహిళా కార్యకర్తలతో పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తిలో ఐదుగురు నామినేషన్లు

పెందుర్తి, ఏప్రిల్ 24: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసులో బుధవారం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. జనసేన పార్టీ నుంచి పంచకర్ల రమేశ్‌బాబు, పంచకర్ల వెంకటేశ్వరరావు, పంచకర్ల మహాలక్ష్మి, స్వతంత్ర అభ్యర్థిగా వద్దాది ఉదయ్‌కుమార్, బీఎస్పీ నుంచి బంగారు రమణ ఈఆర్వో శేష శైలజకు నామినేషన్లను అందజేశారు.

గాజువాకలో 21కు చేరిక

గాజువాక, ఏప్రిల్ 24: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బుధవారం గాజువాక నియోజకవర్గంలో పది నామినేషన్లు దాఖలయ్యాయి. గాజువాక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈఆర్వో డి.లక్ష్మారెడ్డి నామినేషన్లు స్వీకరించారు. టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు, వైసీపీ నుంచి గుడివాడ అమర్‌నాథ్, అతని సతీమణి గౌరి, లోకతంత్రిక్ జనదళ్ నుంచి టి.అక్కయ్య, ఇండిపెండెంట్‌గా గవర రోహిణికుమారి, నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు నియోజకవర్గంలో 21 నామినేషన్లు దాఖలయ్యాయి.

'వైసీపీకి అమర్‌నాథ్ రాజీనామా చేసి జనసేనలో చేరాలి'

గాజువాక, ఏప్రిల్ 24: వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌పై అంత అభిమానం ఉంటే వైసీపీకి రాజీనామా చేసి తమ పార్టీలో చేరాలని గాజువాకకు చెందిన జనసేన నాయకులు పేర్కొన్నారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమర్ నామినేషన్ ర్యాలీలో పవన్‌కల్యాణ్ ఫొటోను వినియోగించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రిగా పవన్‌కల్యాణ్‌ను తిట్టడం తప్ప ఆయన చేసిందేమీ లేదని విమర్శించారు. అనకాపల్లి ప్రజలు ఛీకొడితే ఇక్కడ పోటీ చేస్తున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో కార్యక్రమంలో నాయకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, గంధం వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటాం

ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ

కేంద్ర రక్షణ శాఖా మంత్రి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా కార్మిక నేతలను అరెస్టు చేసిన పోలీసులు

రాత్రికి సొంత పూచీకత్తులపై విడుదల

కూర్మన్నపాలెం/ఉక్కు టౌన్‌షిప్, ఏప్రిల్ 24: పోరాటాలతోనే స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1,168వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక పోరాటాలను అణచివేసేందుకు ఎన్ని కుట్రలు పన్నినా నేలకు కొట్టినా బంతి వలే తాము లేచి నిలబడతామన్నారు. మోదీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు.

కార్మిక నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఉక్కు పోరాట కమిటీ నాయకులను దువ్వాడ, స్టీల్‌ప్లాంట్, గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకుని గాజువాక స్టేషన్‌కు తరలించారు. తమను ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను పోరాట కమిటీ నాయకులు నిలదీశారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నట్టు వారు చెప్పడం పట్ల కార్మిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ కర్షక, కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని పెద్దలు పునరాలోచించి ప్రభుత్వ రంగాలపై కక్ష సాధింపు చర్యలను విడనాడాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో పోరాట కమిటీ నాయకులు మంత్రి రాజశేఖర్, యు.రామస్వామి, శ్రీనివాసరాజు, వేములపాటి ప్రసాద్, తదితరులు ఉన్నారు. అలాగే టౌన్‌షిప్‌లోని కార్మిక నాయకులను స్టీల్‌ప్లాంట్ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అంతాకాకుండా ప్లాంట్ లోపల నుంచి సాయంత్రం వరకు కార్మిక నాయకులు ఎవరూ బయటకు రాకుండా గేటు వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రాత్రికి సొంత పూచీకత్తులపై కార్మిక నాయకులను విడుదల చేశారు. కాగా కార్మిక నాయకుల అరెస్టును నిరసిస్తూ సాయంత్రం ఉక్కు కొవ్వొత్తుల జంక్షన్ వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.



దీక్షా శిబిరం నుంచి ఆదినారాయణను తరలిస్తున్న పోలీసులు



గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఉక్కు పోరాట కమిటీ నాయకులు

డొంకాడలో నేడు దుర్గమాంబ జాతర

అగనంపూడి ఏప్రిల్ 24: జీవీఎంసీ 85వ వార్డు పరిధి డొంకాడ ఉక్కు నిర్వాసిత గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత దుర్గమాంబ జాతరను గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వాసిత కాలనీలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడంతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద భారీ హోర్డింగ్‌లను పెట్టారు. ఆలయం నుంచి ప్రధాన రహదారుల వరకు విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. ఉత్సవ కమిటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోటాపోటీగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారిని దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. కాగా బుధవారం జోడి ఘటాల జాతర, కోటి దీపాల వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు దాసరి త్రినాథ్, అట్టా అప్పారావు, బి.అప్పారావు, విశ్వనాథ్, కె.శ్రీను, సన్యాసిరావు, పెంటారావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.





నామినేషన్ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న గణబాబు, శ్రీభరత్

సందడిగా గణబాబు నామినేషన్

గోపాలపట్నం నుంచి జ్ఞానాపురంలోని ఈఆర్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ

కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

గోపాలపట్నం/జ్ఞానాపురం, ఏప్రిల్ 24: తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఉదయం ఎనిమిది గంటలకు గోపాలపట్నంలోని నూకాలమ్మ ఆలయం వద్దకు ఆయన చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వందలాదిగా తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. గోపాలపట్నం నుంచి ఎన్‌ఏడీ మీదగా మర్రిపాలెం, కంచరపాలెం మెట్ట వద్దనున్న ముత్యమాంబ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత కాలినడకన రామ్మూర్తి పంతులపేట వద్దనున్న పైడిమాంబ ఆలయానికి చేరుకుని పూజలు జరిపారు. కాగా కంచరపాలెం మెట్ట వద్దకు మరిందమంది కార్యకర్తలు, అభిమానులు చేరడంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ఆ తర్వాత 11.30 గంటలకు జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని ఈఆర్వో, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్‌కు గణబాబు మూడు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన కుమారుడు పి.మౌర్యసింహ మరో సెట్ దాఖలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, గల్లా చిన్నా, జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి అంగదుర్గాప్రశాంతి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న గణబాబు, శ్రీభరత్

గుడివాడ అమర్‌నాథ్ నామినేషన్

పోలీసులతో వాగ్వాదం

గాజువాక, ఏప్రిల్ 24: గాజువాక వైసీపీ అభ్యర్థిగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పాతగాజువాక నుంచి ఇక్కడి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని ఈఆర్వోకు నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. అంతకుముందు ఆయన ఈఆర్వో కార్యాలయం వద్ద పోలీసులు, అధికారులతో వాగ్వాదానికి దిగారు. అమర్‌నాథ్ తమ కుమార్తె (మైనర్)ను ఎత్తుకుని తల్లి, భార్య, చెల్లెలు, కొంతమంది ముఖ్య నాయకులతో ఈఆర్వో కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు. అందుకు పోలీసులు మైనర్‌తో లోపలకు అనుమతించబోమని నిరాకరించడంతో సుమారు అరగంట పాటు అక్కడే ఉండిపోయి పోలీసుల వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్నిచోట్ల ఒకలా నిబంధనలుంటే గాజువాకలో మరోలా ఉన్నాయటూ అనుచిత వాఖ్యలు చేశారు. నిబంధనల ప్రకారం అభ్యర్థితో పాటు మరో నలుగురుని మాత్రమే లోపలకు అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేయడంతో చివరకు అమర్‌నాథ్ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, గుడివాడ నాగమణితో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న అమర్‌నాథ్

సత్యసాయి సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 24: భగవాన్ సత్యసాయి ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం స్టీల్‌ప్లాంట్ సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లోని పేదలకు నిత్యావసర సరకులను అందజేశారు. సాయంత్రం సత్యసాయి మందిరంలో సంగీత విభావరి నిర్వహించారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని సమితి కన్వీనర్ జి.రామకృష్ణ పేర్కొన్నారు.



ప్రచార రథంపైనుంచి అభివాదం చేస్తున్న వంశీకృష్ణ, పక్కన ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తదితరులు



భారీ ర్యాలీగా వెళ్తున్న కూటమి శ్రేణులు

అట్టహాసంగా వంశీకృష్ణ నామినేషన్

- కూటమి శ్రేణుల భారీ ర్యాలీ
- కిటకిటలాడిన రహదారులు

మహారాణిపేట, ఏప్రిల్ 24: భారీ జనసందోహంతో వెళ్లి బుధవారం దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీల శ్రేణులు, అభిమానుల రాకతో రహదారులన్నీ కిటకిటలాడియి. పూర్ణామార్కెట్ నుంచి టర్నర్ చౌల్ట్రీ వరకు ఈ మూడుపార్టీ జెండాలు రెపరెపలాడాయి. ఈ నామినేషన్ పర్వంతో నియోజకవర్గంలో కూటమికి మంచి ఊపు, ఉత్సాహం వచ్చినట్లయింది. వంశీకృష్ణ శ్రీనివాస్ ఉదయం 9 గంటలకు పూర్ణామార్కెట్‌లోని దుర్గాలమ్మ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు. యువత, మహిళలు కోలాహలంగా నృత్యాలు చేస్తూ ముందుకుసాగారు. అభిమానులు వంశీకృష్ణకు గజమాలను వేశారు. మంగళవాయిద్యాలు, డప్పులు, సాముగరిడీలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రచారం హోరెత్తి పోయింది. విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మహ్మద్ నజీర్, సీతంరాజు సుధాకర్ తదితర లు ర్యాలీలో పాల్గొనడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెంచింది. ర్యాలీ పోలీసు బ్యారెక్స్, చిత్రాలయ, జగదాంబ జంక్షన్ మీదుగా టర్నర్ చౌల్ట్రీలోని తహసీల్దార్ కార్యాలయానికి సుమారు 11 గంటలకు చేరు కుంది, వంశీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ, జనసేన నాయకులు కందుల నాగరాజు, బొట్టా పరదేశీయాదవ్, శివ ప్రసాద్‌రెడ్డి, ఉరుకూటి నారాయణరావు, పలువురు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రచయితలకు సామాజిక స్పృహ ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

సీతంపేట, ఏప్రిల్ 24: సామాజిక స్పృహతో రాసిన కథలు పాఠకుల మనస్సులో చెరగనిముద్ర వేస్తాయని సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ అన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లోని ఓ కళాశాలో సహృదయ సంస్థ మంచి కథలు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ డీవీ సూర్యారావు మాట్లాడుతూ కథానికకు క్లుప్తత చాలా అవసరమన్నారు. కథల్లో మానవ జీవితం, వ్యక్తుల స్వభావం, ప్రాపంచిక సత్యాలు కనిపించాలని సూ చిం చారు. అనంతరం జరిగిన కథాకచేరిలో పలు స్ఫూర్తిదాయకమైన కథలు వినిపించారు. ఈ కార్యక్రమానికి డా క్టర్ సూరపనేని విజయకుమార్, రచయితలు సీహెచ్ చినసూర్యనారాయణ, డాక్టర్ కేవీఎస్ మూర్తి, కొత్తూరి రమణ, భాగవతుల సత్యనారాయణమూర్తి, అయ్యల సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



చిన్నారులతో అతిథులు, ఫుట్‌బాల్ సంఘ ప్రతినిధులు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 24: ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న ఎస్ఆర్‌కేఎఫ్‌సీ, ఎస్‌కేఆర్‌ఎఫ్‌సీ, సాగర్ సాకర్స్ ఫుట్‌బాల్ క్లబ్‌ల చిన్నారి క్రీడాకారులకు టెంజెంట్ ఇండియా సంస్థ బుధవారం స్పోర్ట్సు కిట్స్‌ను పంపిణీ చేసింది. సంస్థ ప్రతినిధులు రజనీ, అమిత్ విర్వారి, సుష్మిత ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు షూస్, క్రీడా దుస్తులు, ఫుట్‌బాల్స్ అందజేశారు. క్రీడలతోపాటు చదువులో శ్రద్ధ చూపించి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థా నం ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఎం.అశోక్‌కుమార్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు ఎస్‌జీ రామకృష్ణ, శేషమోహన్ (బుజ్జి), మల్లేష్, సతీష్, అత్తిలిబాబు, త్రినాద్, స్టార్ ఫ్లెక్సీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

51వ వార్డులో వైసీపీ ప్రచారం

మాధవధార, ఏప్రిల్ 24; గ్రేటరు 51వవార్డు కళింగనగర్‌లో వైసీపీ ప్రచారం జరిగింది. కార్పొరేటరు రెయ్యి.వెంకటరమణ ఆధ్వర్యంలో కళింగనగర్ 242 ఎన్నికల బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం చేశారు. వార్డు నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రచారంలో ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా కేకే రాజుని, విశాఖ ఎంపీగా బొత్స. ఝాన్సీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ పాలనలోనే విశాఖ, రాష్ట్రం ప్రగతి సాధిస్తుందన్నారు.

28న భువనేశ్వరికి ఆదివాస మహోత్సవం



డాబాగార్డెన్స్, ఏప్రిల్ 24: డాబాగార్డెన్స్‌లోని భువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో ఈ నెల 28న ఆదివారం అమ్మవారికి వేప ఆకులతో ఆదివాస మహోత్సవం నిర్వహించనున్నట్టు పీఠం నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. ఆరోజు ఆదివాస మహోత్సవానికి భక్తులంతా హాజరై అమ్మవారిని దర్శనం చేసుకోవాలన్నారు. భక్తులే స్వయంగా పూజలు నిర్వహించుకోవచ్చునన్నారు.

నేడు వీవీ లక్ష్మీనారాయణ నామినేషన్

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: జై భారత్ పార్టీ తరపున ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణ అభిమానులు, మద్దతుదారులతో కలిసి సాయిబాబా ఆలయం మీదుగా సీతమ్మధారలోని ఎమ్మార్వో ఆఫీసు వరకు పాదయాత్ర ద్వారా చేరుకున్న అనంతరం నామినేషన్ దాఖలు చేస్తారు.

28న ఉచిత సంగీత శిక్షణకు ఎంపికలు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: కర్ణాటక సంగీతం, గాత్ర, వాయిద్య విభాగాలు, వేద అభ్యాసాల్లో ఉచిత శిక్షణ తరగతుల కోసం ఈ నెల 28వతేదీన ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎంపిక కార్యక్రమాన్ని తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఈకే సంస్కృతి సదన్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు సంగీత జనకులం అధ్యక్షుడు ఇంద్రగంటి కాశీప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణలో చేరదలిచేవారు ఆ రోజు పూర్తి చేసిన దరఖాస్తులతో రావాలన్నారు. ప్రముఖ సంగీత విద్వాంసులు, దివంగత కులపతి ఐవీఎల్ఎన్ శాస్త్రి కుమారుడు కాశీప్రసాద్ వెంకట రమణి ప్రసాద్ దంపతుల నేతృత్వంలో సంగీత ఉపాధ్యాయులు లక్ష్మి, శారదాసుబ్రహ్మణ్యం శిష్యులతో నాలుగు విభాగాలుగా విభజించి ఈ సంగీత తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్త్రీ, పురుష బేధం లేకుండా కుల, మతాలకతీతంగా అన్ని వయస్సుల వారు ప్రవేశానికి అర్హులన్నారు. వివరాలకు 9398314502, 8985334724 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

బీజేపీలో చేరిన మజ్జి దంపతులు

మహారాణిపేట, ఏప్రిల్ 24: ఉత్తర నియోజకవర్గం 24వ వార్డుకి చెం దిన మజ్జి ఉమామహేశ్వరరెడ్డి, దుర్గా ప్రసన్న లక్ష్మి దంపతులు వైసీపీనుంచి బీజేపీలో చేరారు. బుధవారం బీచ్‌రోడ్డులో హోటల్ తాజ్‌లో నిర్వ హించిన సమావేశంలో బీజేపీ నాయకులు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మజ్జి దంపతులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విశాఖలో పార్టీ బలోపే తానికి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు. ఎంపీ టీడీపీ అభ్యర్థి శ్రీ భరత్, బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అపహాస్యం

- 'ఉత్తర' పరిధిలో శిలాఫలకాలపై తొలగిన ముసుగు



51వవార్డులో బయటకు కనిపిస్తున్న శిలాఫలకం

మురళీనగర్, ఏప్రిల్ 24; ఉత్తర నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అపహాస్యానికి గురవుతోంది. నోటిఫికేషన్ కొద్ది రోజుల ముందు ప్రతి వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభంపేరిట శిలా ఫలకాలు వేశారు. కొన్నిచోట్లే పనులు జరుగుతున్నాయి.మిగిలిన వాటిపై ఎన్నికలకోడ్ వెలువడిన మొదటి వారంలో హడావిడిగా న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను వెనక్కి తిప్పి టేప్ వేసి వదిలేశారు. ఇప్పుడు ఎండల ప్రభావానికి ఈ టేపులు ఊడిపోయి, నాయకుల ఫొటోలు, పేర్లు ఉన్న శిలాఫలకాలు కానవస్తున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్నాయి. 51వవార్డు మాధవధార ఉడాకాలనీ బస్టాపు పక్కనే గ్యాస్ గొడౌన్ రోడ్డులో వేసిన ఫలకం ఈ విధంగా దర్శనమిస్తోంది. ఇక ఎన్నికల విధులు చూస్తున్న అధికారులకు ఇది కానరాకపోవడం విశేషం. అయితే, ఎన్నికల నియమావళి మేరకు ఈ శిలాఫలకాలు కనిపించకుండా కప్పాల్సింది.

రారెత్తిస్తున్న ఎండలు

... 7వ పేజీ తరువాయి

చెబుతున్నారు. వీరిలో ఎక్కువగా మధ్య వయస్కులు ఉంటున్నారు.

మరింత ప్రమాదం

ఎండలో పనిచేసేవాళ్లు, ఫీల్డ్‌లో ఉండేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున హీట్ స్ట్రోక్, హీట్ హైపర్ థైరాక్సియా వంటి వాటి బారినపడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. హీట్ స్ట్రోక్ బారినపడిన వారిలో 102 డిగ్రీల జ్వరం, నోరు ఎండి పోవడం, ఒంటిపై చెమట పట్టకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తిని ఆస్పత్రికి తీసుకు వెళ్లడం చాలా ముఖ్యం. ఇక హీట్ హైపర్ థైరాక్సియాలో తీవ్రమైన జ్వరం ఉంటుంది. 105 నుంచి 106 డిగ్రీల జ్వరంతోపాటు గుండె, నాడి అసాధారణ రీతిలో కొట్టుకోవడం, శ్వాస తక్కువగా తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తలపోటు, వికారం, వాంతులు వంటి లక్షణాలుంటాయి. ఇది అత్యంత ప్రమాదకరంగా గుర్తించి ఆస్పత్రిలో చేర్పించాలి. లేకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది.

జాగ్రత్త అవసరం..

ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండడంతోపాటు ఉక్కపోత వేధిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరం. ఎక్కువ నీటిని తాగాలి. కాటన్ వస్త్రాలు ధరించాలి.

వీలైనంత ఎక్కువ నీటిని తాగాలి

- డాక్టర్ సోమయాజులు, జనరల్ ఫిజీషియన్

ఎండ తీవ్రత, ఉక్కపోతతో జ్వరం, హీట్ ఎగ్జాషన్ బారినపడుతున్న వారి సంఖ్య పెరిగింది. మధ్య వయస్కుల్లో ఎక్కువగా ఈ సమస్య కనిపిస్తోంది. ఎండలో తిరగడం, సుదూర ప్రాంతాలు ప్రయాణం తరువాత ఈ తరహా ఇబ్బందులకు గురికావడం కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం 10 గంటల తరువాత బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. చిన్నారులు, వృద్ధులు విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉండేలా చూసుకోవాలి. వీలైనంత ఎక్కువ నీటిని తాగాలి.

128 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ఆచార్యులు

సాగర్‌నగర్, ఏప్రిల్ 24 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంసీఏ, తదితర కోర్సులు అభ్యసిస్తున్న 128 మంది విద్యార్థులు ప్రముఖ కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైనట్టు గీతం కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సీనియర్ మేనేజర్ ప్రభారాజమహంతి తెలిపారు. ఎంపికైన వారిలో కొందరు రూ. 14. 25 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. లారెస్ బయో, విరజాన్, జిందాల్ బయోసిస్, ఏడీపీ, ఎక్సెంచూర్, అర్జెన్ లైఫ్ సైన్స్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ ఇమ్యునాలజీ, బయోలాజికల్-ఇ, స్టెరైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిపాయని చెప్పారు. ఉద్యో గాలు పొందిన వారిని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ డాక్టర్ కేఎస్ కృష్ణ, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజులు అభినందించారు.

మళ్లింపు మార్గంలో పలు రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 24: వివిధ కారణాల దృష్ట్యా పలు రైళ్లను మళ్లింపు మార్గంలో నడిపించనున్నట్టు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు.

వయా విజయనగరం, రాయగడ, రాయపూర్, నాగపూర్ మీదుగా...

ఈనెల 28 నుంచి వచ్చే నెల ఐదు వరకు విశాఖ-న్యూఢిల్లీ ఏపీ ఎక్స్ ప్రెస్ , తిరుగు ప్రయాణంలోని న్యూఢిల్లీ-విశాఖ ఏపీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 నుంచి వచ్చే 15 వరకు, మే 15 నుంచి 21 వరకు; విశాఖ-గాంధీధాం వీక్లీ ఎక్స్‌ప్రెస్ మే 2, 9, 16, తిరుగు ప్రయాణంలోని గాంధీధాం-విశాఖ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 5, 19న; పూరి-వోకా ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 5, 19న, తిరుగు ప్రయాణంలో వోకా-పూరి ఎక్స్‌ప్రెస్ మే 1, 8, 15న; విశాఖ-నిజాముద్దీన్ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 3, 6, 10, 17న, తిరుగు ప్రయాణంలోని నిజాముద్దీన్-విశాఖ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ ఈనెల 28, మే 1, 5, 8, 15, 19న వయా విజయనగరం, రాయగడ, రాయపూర్, నాగపూర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా..

ఈనెల 28 నుంచి మే ఐదువరకు, అలాగే మే 15 నుంచి 21 వరకు విశాఖ-ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్, తిరుగు ప్రయాణంలోని ఎల్‌టీటీ-విశాఖ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 నుంచి మే ఐదు వరకు, అలాగే మే 15 నుంచి 21 వరకు; షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ మే 2, 3, 8, 9, 20, 21న, తిరుగు ప్రయాణంలోని హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ మే 3, 4, 9, 10, 21, 22న; సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 21న వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా నడుస్తాయి. ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ మే 2, 3, 8, 9, 20, 21న, తిరుగు ప్రయాణంలోని భువనేశ్వర్-ముంబాయి ఎక్స్‌ప్రెస్ మే 2, 3, 8, 9, 20, 21న; సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 29, మే 6, 20న, తిరుగు ప్రయాణంలోని షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 30, మే 7, 21న; షాలిమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మే 8న, తిరుగు ప్రయాణంలోని సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్ మే 10న వయా విజయవాడ, గుంటూరు, పగిడిపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తాయి. ఇక, యశ్వంత్‌పూర్-టాటానగర్ ఎక్స్‌ప్రెస్ మే 5, 19న వయా విజయవాడ, గుంటూరు, నంద్యాల, గుంతకల్లు, బ్యాలరీ మీదుగా నడుస్తుంది. భువనేశ్వర్-ముంబాయి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు మే ఐదు నుంచి 20 వరకు, విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌కు మే 9నుంచి 21 వరకు మధిర స్టేషన్‌లో హాల్ట్ ఉండదు.

అబిద్‌నగర్‌లో అరకొరగా నీటి సరఫరా



వీధి కొళాయి నుంచి వస్తున్న సన్నధార

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: ఏటా గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్‌లో నీటి ఎద్దడి నెలకొంటోంది. ప్రస్తుతం జీవీఎంసీ సరఫరా చేసే వ్యక్తిగత ఇళ్ల కొళాయిలు, వీధి కొళాయిల నుం చి నీటి ధార సన్నగా రావడంతో ఆ ప్రాంతాల్లోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిందె నిండాలంటే చాలా సమ యం పడుతోందని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి నీటి సరఫరా అధికారులు కనీసం చొరవ చూపడలేదని ఆరోపిస్తున్నారు. మరీ గట్టిగా నిలదీస్తే తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్న పేర్కొంటున్నారు. ఆ తర్వాత షరా మామూలే. దీంతో తాగునీటికి కటకటలాడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొళాయిల నుంచి వస్తున్న సన్నధారను పెద్దగా వచ్చేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సెయింట్ జోసెఫ్‌లో డిగ్రీలో కొత్త కోర్సులు

జ్ఞానాపురం, ఏప్రిల్ 24: స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీస్థాయిలో ఈ ఏడాది నుంచి బ్యాచులర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఇప్పటికే అగ్రికల్చర్ బీఎస్సీ, బీఏ, బీబీఎ, బీకాం, బీఎస్సీ కోర్సులు, ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఇస్తున్నామన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం

- ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు



ప్రచారంలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 24: ఎన్నికల్లో వైసీపీకి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. గ్రేటర్ 44వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కొయిలాడ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎనభై అడుగుల రోడ్డులోని పుట్టబంగారమ్మ ఆలయం నుంచి బుధవారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపటనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ రానున్నది కూటమి ప్రభుత్వమని, దీంతో ప్రజలందరి కష్టాలు తీరనున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లగా నియంత పాలన సాగిందని, దీని వల్ల అన్ని వర్గాల ప్రజలు అనేక అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేనంతంగా జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఆర్థికంగా చాలా చితికిపోయారన్నారు. ప్రజల కన్నీళ్లు తుడవాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ప్రధానిగా నరేంద్రమోదీ కావాల్సి ఉందన్నారు. ప్రజల కష్టాలు తీరాంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేగా కమలం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్, అక్కయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, వార్డు అధ్యక్షుడు కాళ్ల గౌరీశంకర్‌నాయుడు, బీజేపీ అధ్యక్షుడు ఎన్.రఘునాధ్, జనసేన అధ్య క్షుడు పడాల పరమేశ్, మళ్ల లక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

గ్రేటర్ 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్, సీతమ్మధార మండల అధ్యక్షుడు నాగడమూడి నానాజీ ఆధ్వ ర్యంలో రామకృష్ణనగర్ ప్రాంతానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం వారికి విష్ణుకుమార్‌రాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారన్నారు. చెత్తపై పన్ను విధించి కష్టాలపాలు చేశారన్నారు. కార్పొరేటర్ ముక్కా శ్రావణి, టీడీపీ అధ్యక్షుడు ముక్కా కిశోర్ కుమార్, జనసేన అధ్యక్షుడు బండి కన్నా, నాయకులు ఆవాల నారాయణ స్వామి, యాగాటి ఆదిలక్ష్మి, బొడ్డేటి రవికుమార్, కొప్పిశెట్టి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



విష్ణుకుమార్‌రాజు సమక్షంలో బీజేపీలో చేరికలు

జోరుగా నామినేషన్లు

... 7వ పేజీ తరువాయి

44 మంది 63 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తూర్పు నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా ముళ్లపూడి వీరవెంకట సత్యనారాయణ (ఎంవీవీ సత్యనారాయణ) రెండు సెట్లు, ముళ్లపూడి నాగజ్యోతి రెండు సెట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇ.హైమావతి ఒక సెట్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి డాక్టర్ గణపతి కొంగరపు, స్వతంత్ర అభ్యర్థిగా బర్ల అప్పల పద్మాకర్, బహుజన సమాజ్‌వాదీ పార్టీ నుంచి ఇ పీటర్ జోసెఫ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్తుల శ్రీనివాసరావు, గుత్తుల మోనిక ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. భీమిలికి వైసీపీ నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాలుగు సెట్లు, ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి రెండు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఎల్లిపిల్లి అనిల్‌కుమార్, ప్రజాప్రస్థానం నుంచి దాసరి లక్ష్మి సంధ్య, స్వతంత్ర అభ్యర్థులుగా నొక్కల సూర్యప్రకాశ్, ఏలూరు ధర్మావతి, సమాజ్‌వాదీ పార్టీ నుంచి చోడిపల్లి రాజు ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి గంటా శ్రీనివాసరావు తరపున మరొక సెట్ అందింది. ఉత్తర నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా కమ్మిల కన్నపరాజు రెండు సెట్లు, కమ్మిల సుమ, స్వతంత్ర అభ్యర్థులుగా చింతల మల్లికార్జునరావు, వడ్డి శిరీష ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి కందుల బాలాజీ ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దక్షిణ నియోజక వర్గానికి జనసేన పార్టీ నుంచి చెన్నుబోయిన శ్రీనివాసరావు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా చెన్నుబోయిన పద్మజ ఒక సెట్, వైసీపీ నుంచి వాసుపల్లి ఉషారాణి రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బి.రోహిత్‌కుమార్‌జైన్ ఒక సెట్, బహుజన సమాజ్‌వాదీ పార్టీ నుంచి కదిరి రాము రెండు సెట్లు, భారతీయ రాష్ట్రీయ దళ్ అభ్యర్థిగా గుంటు దుర్గాప్రసాద్, ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి బురు శ్రీనివాసరావు ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.పెందుర్తి నియోజక వర్గానికి జనసేన పార్టీ అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబు మూడు సెట్లు, పంచకర్ల వెంకటేశ్వరరావు ఒక సెట్, పంచకర్ల మహలక్ష్మి ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నుంచి బంగిరి రమణ, స్వతంత్ర అభ్యర్థిగా వడ్డాది ఉదయ్‌కుమార్ ఒక సెట్ దాఖలు చేశారు. గాజువాక నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ నుంచి పల్లా శ్రీనివాసరావు మూడు సెట్లు, వైసీపీ నుంచి గుడివాడ అమర్‌నాథ్ రెండు సెట్లు, రంగూరి హిమగౌరి రెండు సెట్లు, లోక్‌తాంత్రిక్ జనతా పార్టీ నుంచి తోట అక్కయ్య రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా గవర రోహిణికుమారి ఒక సెట్ సమర్పించారు. పశ్చిమ నియోజకవర్గానికి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పీవీజీఆర్ నాయుడు మూడు సెట్లు, పెతకంశెట్టి మౌర్య సింహ ఒక సెట్, వైసీపీ నుంచి ఆడారి మాలతి, స్వతంత్ర అభ్యర్థిగా పిళ్లా రమాకుమారి, సమాజ్‌వాదీ పార్టీ నుంచి వెలగాడ రవికుమార్, స్వతంత్ర అభ్యర్థిగా జమ్మి పార్వతి ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

అద్దె కార్యకర్తలు

... 7వ పేజీ తరువాయి

జెండా పట్టుకుని నిలబడడమో, సభకు హాజరై కూర్చుని వెళ్లిపోవడమో అయితే మనిషికి రూ.200 ఇచ్చేలా ఒప్పందం చేసుకుంటున్నారు. అదే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు లేదంటే మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ ఉండాల్సి వచ్చినా, ర్యాలీలో తిరగాల్సి వచ్చినా రూ.500 ఇస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అయితే అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ఇలాంటి వారికి ఏకంగా రూ.వెయ్యి వరకూ ఇస్తున్నారు. ఒకేసారి అందరికీ అద్దె కార్యకర్తల అవసరం రావడంతో ప్రచారంలో పాల్గొనే కూలీలకు డిమాండ్ పెరిగిపోయింది. కాసేపు కూర్చొని వచ్చేయడం లేదంటే జెండా పట్టుకుని రెండు, మూడు గంటలు నినాదాలు చేయడం చేస్తే రూ.300 నుంచి రూ.500 వరకూ వస్తుండడంతో రాజకీయ కూలీలు కూడా అలాంటి కార్యక్రమాలకు ఆసక్తి చూపుతున్నారు. ఏ పార్టీవాళ్లు పిలిస్తే ఆపార్టీ జెండా పట్టుకుని నినాదాలు చేస్తున్నారు. జనాలను సమీకరించే బాధ్యతను పార్టీ ముఖ్య నేతలు కాకుండా వార్డు స్థాయిలోని చోటా నేతలు, కార్పొరేటర్లకు అప్పగిస్తున్నారు. వార్డు నుంచి ఎంతమందిని తీసుకురావాలని చెబితే అంతమందిని నేతలు తీసుకువెళుతున్నారు. ఇదిలావుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత రాజకీయ కూలీలకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. ఒకవైపు ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారానికి, మరోవైపు నామినేషన్ ర్యాలీ/ఊరేగింపులో పాల్గొనేందుకు జనాలను సమీకరించాల్సిన పరిస్థితి. దీంతో ఒకే సమయంలో వేర్వేరు కార్యక్రమాలు ఉండడంతో రాజకీయ కూలీలు ఎటు వెళ్లాలో తేల్చుకోలేని పరిస్థితిలో పడ్డారు. అయితే ఈ పరిస్థితిని కూలీలు కొందరు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకూ ఇస్తున్న రూ.300 అయితే తాము రాలేమని, ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇబ్బందిపడాల్సి వస్తోందని, తమకు ఫలానా నియోజకవర్గంలో ఇస్తున్నట్టుగా రూ.వెయ్యి ఇస్తేనే వస్తామంటూ స్పష్టంచేస్తున్నారు. ఒకేసారి అంత మొత్తం పెంచేయడంతో వార్డు స్థాయి నేతలు, కార్పొరేటర్లు విషయాన్ని తమ నేతలకు వివరిస్తున్నారు. ఎన్నికల ఖర్చు పెరిగిపోయిందనే బాధలో ఉన్న తమకు మరింత భారం పెరిగిపోతోందంటూ లబోదిబోమంటున్నారు. అయినప్పటికీ జన సమీకరణలో వెనుకబడితే ఓటింగ్‌పై ప్రభావం చూపుతుందనే భయంతో వారు అడిగినంత కాకుండా రూ.500 ఇచ్చేందుకు సమ్మతిస్తున్నారు. ఏదిఏమైనా ఎన్నికలు రాజకీయ పార్టీల నేతల తలరాతను ఎలా మార్చుతాయోగానీ, పనుల్లేక ఇబ్బందిపడుతున్న కూలీలకు మాత్రం ఉపాధి కల్పించాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

పెందుర్తి టీడీపీ ఇన్‌చార్జిగా గండి బాబ్జీ

... 7వ పేజీ తరువాయి

ఆశించారు. కానీ చివరకు బాబ్జీని నియమిస్తూ బుధవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. ఇక ఇటీవల పార్టీలో చేరిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్‌ను విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. విశాఖ దక్షిణ టికెట్ ఆశించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్‌ను ఉత్తర నియోజకవర్గం ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా నియమించారు. ప్రస్తుతం ఉత్తర నియోజకవర్గానికి పార్టీ నుంచి ఇన్‌చార్జి ఎవరూ లేకపోవడంతో నజీర్‌కు ఎన్నికల నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

వద్దనాల్సింది పోయి.. వత్తాసు!

... 7వ పేజీ తరువాయి

వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అనుమతి ఇచ్చారు. అంతేకాకుండా దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై ఆయనే స్పందిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీమ్/వీడియో సర్వైలెన్స్ టీమ్ పర్యవేక్షణలోనే అచీవర్స్ డే నిర్వహిస్తారని, ఈ కార్యక్రమ నిర్వహణ ఎన్నికల ప్రవర్తన నియామావళిని ఉల్లంఘించడం కిందకు రాదని పేర్కొన్నారు.



పార్టీలో చేరిన బాందేవుపురం వైసీపీ నాయకులతో శ్రీభరత్, గంటా



విజయానందపురం జంక్షన్‌లో గజమాలతో సత్కారం

పద్మనాభాన్ని అభివృద్ధి చేస్తా : గంటా

పద్మనాభం/పద్మనాభం రూరల్, ఏప్రిల్ 23 : మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటు అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామాన్ని దత్తత తీసుకుంటానని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బుధవారం ఆయన నేరేళ్లవలస, చిన్నాపురం, తునివలస పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఎక్కువ మెజారిటీ ఇచ్చిన గ్రామాన్ని దత్తత చేసుకుంటానని ఇచ్చిన హామీ మేరకు చిన్నాపురం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేశానన్నారు. ఈసారి కూడా అలాగే దత్తత తీసుకుంటానని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ నిలిపేస్తారని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ అవాస్తవాలన్నారు. అసలు సంక్షేమానికి నాంది పలికిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని, కూటమి అధికారంలోకి వస్తే ఇంతకంటే మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కాగా గంటాకు అడుగడుగునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. చిన్నాపురంలో పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. విజయానందపురం జంక్షన్‌లో గజమాలతో స్వాగతం పలకగా చిన్నాపురంలో గుర్రాలతో స్వాగతం పలికి కోలాటం, తీన్‌మార్‌తో ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, మండల అధ్యక్షుడు కె. రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె. దామోదరరావు, జిల్లా కార్యదర్శి నందీశ్వరరావు, మాజీ ఎంపీపీలు లీలావతి, గోపీబాబు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు నగేష్‌కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు సూర్యనారాయణ, అప్పలరాజు, శ్రీరామ్మూర్తి, మూర్తి, మహేష్, పాల్గొన్నారు.



గంటా సమక్షంలో టీడీపీలో చేరిన కృష్ణాపురం సర్పంచ్ లక్ష్మీ భవానీ, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అప్పలనాయుడు, తదితరులు

టీడీపీలోకి కృష్ణాపురం సర్పంచ్

మండలంలో వైసీపీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాలకు చెం దిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. బుధవారం కృష్ణాపురం సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ, వైసీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మొకర అప్పలనాయుడు (అన్నమయ్య), విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ ఎం. శ్రీను, తదితరులు వైసీపీని వీడి గంటా సమక్షంలో టీడీపీ కండువాలు వేసుకున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు గల టీడీపీలో కష్టపడే ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్రమంతా భీమిలి వైపు చూసేలా భారీ మెజారిటీ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. అలాగే బాందేవుపురం, గంథవరం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కూడా టీడీపీలో చేరారు. వారికి గంటా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బాందేవుపురం ఉప సర్పంచ్ సన్యాసమ్మ, మాజీ సర్పంచులు ఎస్. కృష్ణమూర్తిరాజు, అప్పయ్యమ్మ, జి. వెంకటరమణ, ఎస్. సూరీడు ఉన్నారు. పాండ్రంగిలో మాజీ మంత్రి అప్పలనర్సింహరాజు ఇంటి వద్ద ఈ చేరికలు జరిగాయి. కృష్ణాపురం ఎన్నికల ప్రచార సభలో గంథవరం పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు స్వామినాయుడు, కృష్ణాపురం వార్డు సభ్యులు లక్ష్మి, కామినాయుడు చేరారు.

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి హామీ

సింహాచలం : పంచ గ్రామాల భూసమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. భూ సమస్య వల్ల అనేక మంది ఇళ్ల మరమ్మతులు చేసుకోలేక, క్రయవిక్రయాలు జరుపుకోలేక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయమై తనకు పూర్తి అవగాహన ఉందని చెప్పారు. బుధవారం విజినిగిరిపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతుల కుటుంబాలు ఆయన సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పివి నరసింహం, రైతులు లండ పెద్దశ్రీను, మజ్జి కోటేశ్వరరావు, లండ వెంకటరావు, మజ్జి అప్పలనాయుడు, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, నగర కార్యదర్శి లండ శ్రీనివాస్, బంటుబిల్లి వరాహనరసింహం, తదితరులు పాల్గొన్నారు.





ర్యాలీలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

సందడిగా ముత్తంశెట్టి నామినేషన్

భీమునిపట్నం, ఏప్రిల్ 24 : భీమిలి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మధ్యాహ్నం 1.43 నిమిషాలకు ఆయన తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. భాస్కర్‌రెడ్డికి అందజేశారు. డమ్మీ అభ్యర్థిగా ముత్తంశెట్టి సతీమణి జ్ఞానేశ్వరి నామినేషన్ వేశారు. ఇద్దరూ కలిసి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. వారితో పాటు రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, వైసీపీ నాయకుడు యలమంచిలి సూర్యనారాయణ ఉన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పట్టణంలో పండుగ వాతావరణం

ముత్తంశెట్టి నామినేషన్ పండుగలా జరిగింది. తొలుత సింహాచలం, పీఎం పాలెం, ఆనందపురం, తగరపువలస మీదుగా పార్టీ కార్యకర్తలు, అభిమానుల భారీ బైక్, కార్ల ర్యాలీతో బీచ్ రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకున్నారు. సభ అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో నామినేషన్ వేయడానికి ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ పాతబస్టాండ్, గంట స్తంభం మీదుగా సాగింది. దారి పొడవునా ప్రజలకు ముత్తంశెట్టి, బొత్స ఝాన్సీ అభివాదం తెలిపారు. మెయిన్ రోడ్‌లో సారిపల్లి జంక్షన్ వద్ద ర్యాలీని తూర్పు మార్గం వైపు పోలీసులు మళ్లించారు. అక్కడ పార్టీ నాయకులు మైలపల్లి భారతి, షణ్ముఖరావు వారిని పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించారు. జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ జై అవంతి, జైజై బొత్స ఝాన్సీ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. వైసీపీ జెండాలు, బెలూన్లతో పురవీధులు నిండాయి. పట్టణ నాయకులు ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ర్యాలీ పొడవునా సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

టీడీపీకి ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారు

టీడీపీ నాయకులకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. నామినేషన్ సందర్భంగా బీచ్ రోడ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయానికి రావడం, హడావిడి సృష్టించడం, మాయ మాటలు చెప్పడం, గెలిచిన తర్వాత ప్రజలకు మొఖం చూపించకపోవడం టీడీపీ నైజమని విమర్శించారు. తనను నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు ఆదరించారని, మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఐదేళ్లలో 2,500 కోట్లతో సంక్షేమ పథకాలు, రూ. 500 కోట్లతో అభివృద్ధి పనులు చేశానన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రజల మధ్య వుంటూ అన్ని విధాలుగా సేవ చేశానని గుర్తు చేశారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి బాలరాజు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ముత్తంశెట్టి శివ నందీష్, కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, 3వ వార్డు వైసీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, ఎంపీపీ దంతులూరి వాసురాజు, బోని బంగారునాయుడు, అక్కరమాని రామునాయుడు, సుంకరి గిరిబాబు, కార్పొరేటర్ లొడగల అప్పారావు, మజ్జి వెంకటరావు, మద్ది రాంబాబు, పోతిన హనుమంతరావు, పాల్గొన్నారు.

భీమిలి ఎన్నిక ప్రతిష్ఠాత్మకం : వైవీ

భీమిలి ఎన్నికలను తాము ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నామని వైసీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ముత్తంశెట్టి నామినేషన్ అనంతరం ఆయన ఎగువపేట జంక్షన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గం సమస్యలపై తరచూ సీఎంను కలిసే వారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముత్తంశెట్టిని, ఎంపీగా ఝాన్సీని గెలిపించాలని కోరారు.



16 వార్డులో ప్రచారం చేస్తున్న వెలగపూడి



12వ వార్డు నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న రామకృష్ణబాబు

కబ్జారాయుడికి ఓటుతో బుద్ధి చెప్పండి

'తూర్పు' కూటమి అభ్యర్థి వెలగపూడి

వెంకోజీపాలెం/ఆరిలోవ/పెదవాల్తేరు, ఏప్రిల్ 24 : విశాఖ ప్రజలను మోసంతో మభ్యపెట్టి ఎంపీగా గెలిచి, ఐదేళ్ల పాటు ప్రజలకు కనిపించని కబ్జారాయుడు ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని అతనికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన 15, 16 వార్డుల్లోని పాతవెంకోజీపాలెం, ఉమానగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయనకు విన్నవించగా 45 రోజులు ఓపిక పడితే రానున్నది తమ ప్రభుత్వమేనని, పేదల కష్టాలు తీరే సమయం దగ్గరలోనే ఉందని ధైర్యం చెప్పారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 15వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, 16వ వార్డు అధ్యక్షుడు నారు గోపి, మళ్ల రవికుమార్, ముగడ వాసు, పల్లా ఉమారాణి, గోవింద్, మొల్లి శంకర్, అప్పన్న, బంగార్రాజు, కర్రి గౌరీ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



చిన వాల్తేరులో ప్రచారం చేస్తున్న సుజన

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్

కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరిలోవలో ఉన్న ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించడంతో పాటు ఇళ్ల పట్టాలకు శాశ్వత రిజిస్ట్రేషన్ కల్పిస్తామని వెలగపూడి హామీ ఇచ్చారు. బుధవారం ఆయన 12 వార్డు నెహ్రూనగర్, దుర్గానగర్,రాజీవ్‌నగర్, కనక దుర్గానగర్, లీలా సుందరయ్యనగర్‌లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, సూర్రెడ్డి అప్పారావు పాల్గొన్నారు. కాగా వెలగపూడి సతీమణి సుజన చినవాల్తేరులో పర్యటించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంచి, వెలగపూడిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



ఓపెన్ టాప్ వాహనంపై ఎంవీవీ, బొత్స ఝాన్సీ, తదితరులు



అభిమాని ఇచ్చిన గొర్రె పిల్లతో ఎంవీవీ సత్యనారాయణ

భారీ ర్యాలీతో ఎంవీవీ నామినేషన్

విశాఖపట్నం/ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 24 : తూర్పు అసెంబ్లీ స్థానానికి వైసీపీ తరఫున ఎంవీవీ సత్యనారాయణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు తన సతీమణి నాగజ్యోతి రెండేసి సెట్లు నామినేషన్లు వేశారు. ఉదయం ఆరిలోవలో ఎన్నికల ర్యాలీ ప్రారంభమైంది. వెంకోజిపాలెం, ఎంవీపీ కాలనీ, సిరిపురం మీదుగా కలెక్టరేట్‌కు చేరింది. సుమారు మూడు గంటల పాటు సాగిన ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు కలెక్టరేట్‌కు వచ్చింది. ర్యాలీలో ఓపెన్ టాప్ వాహనంపై సత్యనారాయణతో పాటు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఇతర నాయకులు ఉన్నారు. నామినేషన్ పత్రాలను తూర్పు ఆర్వో మయూర అశోక్‌కు అందజేశారు. కాగా ఎంవీవీ సత్యనారాయణ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆరిలోవ, విశాలాక్షినగర్, అప్పుఘర్, ఎంవీపీకాలనీ, ఇసుకతోట, మద్దిలపాలెం తదితర ప్రాంతాల మీదుగా భారీ ర్యాలీ తీశారు. ఆటోలు, బైకులు, కార్లతో సందడి చేశారు. గుర్రాలు, ఒంటెలను కూడా ర్యాలీలో వినియోగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సేవ చేసుకుంటానని చెప్పారు.

11 నామినేషన్లు దాఖలు : ఆర్‌ఓ

భీమునిపట్నం, ఏప్రిల్ 24 : భీమిలి అసెంబ్లీ స్థానానికి బుధవారం ఎనిమిది మంది అభ్యర్థులు 11 నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. పీఎం పాలెం ఎంవీవీ సిటీకి చెందిన నూకాల సూర్య ప్రకాష్ స్వతంత్ర అభ్యర్థిగా, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా మధురవాడ నగరపాలెంకు చెందిన ఇలిపిల్లి అనిల్‌కుమార్, రేసపువానిపాలెంకు చెందిన దాసరి లక్ష్మీ సంధ్య ప్రజాప్రస్థానం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అలాగే ఆనందపురం మండలం గంభీరం గ్రామానికి చెందిన ధర్మావతి, వైసీపీ అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆయన సతీమణి జ్ఞానేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు బి ఫామ్‌తో ఒక సెట్ నామినేషన్, సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా చోడిపల్లి రాజు ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్‌ఓకు అందజేశారు.

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ I లో..

అప్పన్నను దర్శించుకున్న అభ్యర్థులు

సింహాచలం, ఏప్రిల్ 24 : వరాహలక్ష్మీనృసింహస్వామిని పలువురు అభ్యర్థులు బుధవారం దర్శించుకున్నారు. గాజువాక నుంచి వైసీపీ తరఫున పోటీ చేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఉదయం కప్ప స్తంభాన్ని ఆలిం గనం చేసుకుని అంతరాలయంలో పూజలు చేశారు. అలాగే భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, అప్పన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు చేశారు. కరణం ధర్మశ్రీ మంగళవారం రాత్రి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు.

మాజీ సైనికుల సామాజిక భవనం ప్రారంభం

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 24 : మండలంలోని చిప్పాడ గ్రామంలో మాజీ సైనికుల కోసం దివీస్ యాజమాన్యం నిర్మించిన సామాజిక భవనాన్ని ఈ సంస్థ జనరల్ మేనేజరు వైఎస్ కోటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 18 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. గ్రామంలో వందలాది మాజీ సైనికులు ఉన్నారని, వారి అభ్యర్థన మేరకు ఈ భవనాన్ని నిర్మించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దివీస్ మేనేజరు ఎంఎస్ఎం రావు, సీఎస్ఆర్ విభాగం అధికారి సురేష్ కుమార్, భీమిలి భోగాపురం మండలాల మాజీ సైనికులు సూరిబాబు, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 24 : ఏయూలో బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ చదువుతున్న 11 మంది విద్యార్థులకు కాగ్నిజెంట్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ అందజేసింది. ఒక్క విద్యార్థికి రూ. 70 వేల చొప్పున విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. విద్యార్థులను వీసీ ప్రసాదరెడ్డి బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు, డాక్టర్ నాగరాజా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

నోటి పరిశుభ్రతపై అవగాహన సదస్సు

తగరపువలస, ఏప్రిల్ 24 : సంగివలస ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో జాతీయ నోటి ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి నోడల్ అధికారి డా. కవిప్రియ మాట్లాడుతూ నోటి ఆరోగ్యంలో దంత వైద్యుల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రతిఒక్కరూ నోటి పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. వంశీకృష్ణారెడ్డి, కళాశాల డీన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎస్‌కే ప్రసాద్ జన్మదిన వేడుకలు

పెదవాల్తేరు, ఏప్రిల్ 24 : పెదవాల్తేరులోని హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో క్రికెట్ మాజీ క్రీడా కారుడు ఎంఎస్‌కే ప్రసాద్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ స్నేహితులు కిషోర్, శ్రీధర్ మానసిక దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగుల పిల్లలు ఎంఎస్‌కే ప్రసాద్‌తో వీడియోలో మాట్లాడి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సింహాచలం, ఏప్రిల్ 24 : జీవీఎంసీ 98వ వార్డు పాతగోశాల కూడలి నుంచి పాత అడివివరం కూడలి వరకు బీఆర్‌టీఎస్ కారిడార్ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్చుతున్నామని జోన్-3 ఈఈ పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు బుధవారం నుంచి 29వ తేదీ వరకు వార్డులోని పలు ప్రాంతాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు చెప్పారు. సింహాచలం తొలిపావంచా, కుమ్మరివీధి, అడివివరం ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ : ఆరిలోవ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ అంబేడ్కర్ నగర్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. శ్రీకాంత్ నగర్ లేఅవుట్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, కనక మహాలక్ష్మీనగర్, ఆరిలోవ పోలీసు స్టేషన్ ప్రాంతం. టీఐసీ పాయింట్, ఆఖరి బస్టాప్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఇండియన్ నేవీ, గీతం ఎంఓయూ

సాగర్‌నగర్, ఏప్రిల్ 24 : ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీలో పరిశోధన, అభివృద్ధిపై ఇండియన్‌నేవీ, గీతం యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ ప్రదీప్ పటేల్, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్ బుధవారం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంస్థల మధ్య దీర్ఘకాలిక రక్షణ, అకాడెమియా భాగస్వామ్యానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేయడం, భద్రతను పెంపొందించడం లక్ష్యంగా ప్రాజెక్టుల భాగస్వామ్యంలో సహకరించడానికి అవగాహనకు వచ్చామన్నారు.



అప్పన్నను దర్శించుకున్న వీహెచ్‌పీ నేతలు

సింహాచలం, ఏప్రిల్ 24 : వరాహలక్ష్మీనృసింహస్వామిని విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంఘటన మహామంత్రి మిలింద్ శ్రీకాంత్ పరాండే, వీహెచ్‌పీ ప్రాంతీయ కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, తదితరులు బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న వారి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు ఆశీర్వదించగా అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

ఓటుహక్కు సద్వినియోగం చేసుకోండి : ప్రణవ్

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 24 : యువత ఓటు వేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ ప్రణవ్ గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అంబేడ్కర్ అందించిన హక్కును కుల, మత, ప్రాంతీయ, భాషా బేధం లేకుండా వినియోగించుకోవాలని కోరారు. రాజకీయ నిర్ణయాధికారం యువత చేతిలో ఉందని, ఓటును అమ్ముకోవద్దన్నారు.

నియోజకవర్గంలోని మండలాలు
1. మాడుగుల, 2. దేవరాపల్లి, 3. కె.కోటపాడు, 4. చీడికాడ

మొత్తం ఓటర్లు	1,87,223
మహిళలు	91,291
పురుషులు	95,921
ఇతరులు	11

ఓటరు మాట

ప్రజల ఆకాంక్షలను గౌరవించాలి



చట్టసభలకు ఎన్నికయ్యే అభ్యర్థులు ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అందుకు అనుగుణంగా పని చేయాలి. జనాకర్షక పథకాలనే కాకుండా అభివృద్ధి పనులకు ప్రాధాన్యమివ్వాలి. ల్యాండ్ మార్కుగా ఉండే ప్రాజెక్టులు నిర్మిస్తే రాష్ట్రానికి అభివృద్ధి సూచికలుగా మారుతాయి. చట్టాలపై అవగాహన ఉండి, చట్టసభల్లో చురుగ్గా వ్యవహరిస్తూ భవిష్యతరాలకు భరోసా కల్పించే పథకాలు రూపొందించాలి. అలాంటి వారికి ఓటువేయాలి.
- ఎస్ శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగి, అనకాపల్లి

ఉపాధికి భరోసా అవసరం



యువతకు ఉపాధి అవకాశాలు, మంచి కేరీర్ అందించే ఐటీ రంగం అభివృద్ధి చెందాలి. నైపుణ్యం ఉన్న యువకులు ఐటీ రంగంలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరింత మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. ఇది రాష్ట్రంలో సంపద సృష్టికి దోహదపడుతుంది. ఈ దిశగా ఆలోచించే ప్రభుత్వం కొలువు తీరాలి. అలాంటి నేతలకు ఓటు వేయాలి.
- శివసాయి, ఐటీ ఉద్యోగి, అనకాపల్లి

ప్రలోభాలతో జాగ్రత్త



ఓటర్లను ప్రలోభ పెట్టి గెలవాలనుకునే వారిని ఓడించాలి. ఇలాంటి వారు గెలిస్తే సంపాదనపైనే దృష్టి పెడతారు. ఓటరు బాధ్యతగా వ్యవహరిస్తే రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రభుత్వం సాధ్యం. అభివృద్ధి, ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చే నేతలను ఎన్నుకుంటే రాష్ట్రానికి, దేశానికి మేలు జరుగుతుంది. ఈ దిశగా ఓటర్లు ఆలోచించాలి.
- పీవీ కిరణ్‌కుమార్ యాదవ్, మద్దిలపాలెం, విశాఖ

అన్న క్యాంటీన్లు తెరవాలి...




పేదవారికి ఆకలి తీర్చే రూ.5 భోజన పథకాన్ని చట్టబద్ధం చేసి అమలుచేయాలి. అన్నక్యాంటీన్లను మళ్లీ తెరవాలి. శాంతి భద్రతలను పటిష్టం చేయాలి, అత్యాచార నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలి. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తిచేయగలిగే పార్టీని, నేతలను ఎన్నుకోవాలి. రాష్ట్ర ప్రగతి కాంక్షించి ప్రజలంతా మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.
- జీఎల్ఎంఆర్ పట్నాయక్, విశ్రాంత ఉద్యోగి, పెందుర్తి

ఎన్నికల వేడి మొద ▶ **మీరూ పంపించండి**

లయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుంటున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

కాంగ్రెసేతర పార్టీలకు మాడుగుల పట్టం




మాడుగుల గ్రామం వ్యూ

1952లో నియోజకవర్గం ఆవిర్భావం | **ఇప్పటివరకూ 15సార్లు ఎన్నికలు**

జిల్లాలో చారిత్రక ప్రాధాన్యం ఉన్న నియోజకవర్గాల్లో మాడుగుల ఒకటి. సుదీర్ఘ కాలం ఈ ప్రాంతం ఒరియా రాజుల పాలనలో ఉండేది. ఏజెన్సీకి ముఖద్వారంగా అలరారే ఈ నియోజకవర్గంలో ఓటర్ల తీర్పు ఆది నుంచి భిన్నంగా ఉండేది. కానీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత చాలా కాలం పాటు ప్రజలు ఆ పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకూ మొత్తం పదిహేనుసార్లు ఎన్నికలు జరగ్గా ఆరుసార్లు తెలుగుదేశం, మూడుసార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నియోజక వర్గానికి సంబంధించి చెప్పుకోవాలంటే ఒక విశేషం ఉంది. 1983లో తెలుగుదేశం ఆవిర్భావం తరువాత ఆ పార్టీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణ వరుసగా ఐదుసార్లు విజయం సాధించారు. ఈ నియోజక వర్గం నుంచి ఐదుసార్లు గెలిచిన ఏకైక నాయకుడు రెడ్డి సత్యనారాయణ. ఆయన రికార్డును ఎవరూ అధిగమించలేకపోయారు.

- ఆరుసార్లు టీడీపీ అభ్యర్థుల గెలుపు
- రెడ్డి సత్యనారాయణ రికార్డు... వరుసగా ఐదుసార్లు ఎన్నిక
- మూడుసార్లు కాంగ్రెస్, వైసీపీ రెండుసార్లు విజయం
- 1955లో ప్రజా పార్టీ తరపున ఓడి, 1962లో ఇండిపెండెంట్‌గా గెలిచిన తెన్నేటి విశ్వనాథం


రెడ్డి సత్యనారాయణ


కరణం ధర్మశ్రీ


కురచా రామునాయుడు


గవిరెడ్డి రామానాయుడు



బూడి ముత్యాలనాయుడు

నియోజకవర్గ చరిత్ర...

మాడుగుల నియోజకవర్గం 1952లో ఏర్పడింది. అప్పటినుంచి 2019 వరకు పదిహేనుసార్లు ఎన్నికలు జరిగాయి. 1952 ఎన్నికల్లో కృషీకార్ లోక్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బోజంగి గంగయ్యనాయుడు...కాంగ్రెస్ అభ్యర్థి ఇలకుర్తి సత్యనారాయణపై 3,221 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 1955లో ప్రజా సోషలిస్ట్ పార్టీకి చెందిన దొండా శ్రీరామ్మూర్తి...ప్రజాపార్టీకి చెందిన తెన్నేటి విశ్వనాథంపై 4,869 ఓట్ల మెజారిటీతో, 1962లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన తెన్నేటి విశ్వనాథం...కాంగ్రెస్ అభ్యర్థి దొండా శ్రీరామ్మూర్తిపై 18,585 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక 1967లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మహరాణి రమాకుమారిదేవి...ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.భూమిరెడ్డి సత్యనారాయణపై 20,257 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 1972లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రమాకుమారిదేవి పోటీ చెయ్యకపోవడంతో ఆమె స్థానంలో బొడ్డు కళావతి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగి ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.భూమిరెడ్డి సత్యనారాయణపై 6,344 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో ఇండిపెండెంట్ అభ్యర్థి కురచా రామునాయుడు, ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి గుమ్మాల ఆదినారాయణపై 437 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. అలాగే 1983లో టీడీపీ నుంచి తొలిసారి బరిలోకి దిగిన రెడ్డి సత్యనారాయణ...కాంగ్రెస్ అభ్యర్థి వారాడ (బొడ్డు) సూర్యనారాయణమూర్తిపై 16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 28,421 ఓట్ల తేడాతో రెండో పర్యాయం కూడా రెడ్డి సత్యనారాయణ గెలిచారు. అలాగే 1989లో కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 10,084 ఓట్లతో, 1994లో కాంగ్రెస్ అభ్యర్థి కిలపర్తి సూరిఅప్పారావుపై 27,091 ఓట్ల ఆధిక్యంతో, 1999 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొండా కన్నబాబుపై 5,831 ఓట్ల ఆధిక్యంతో రెడ్డి సత్యనారాయణ గెలుపొందారు. రెడ్డి సత్యనారాయణ నందమూరి తారకరామారావు మంత్రివర్గంలో పశుసంవర్ధకశాఖ శాఖా మంత్రిగా, శాసన ఉపనాయకుడిగా పనిచేశారు. 2004లో టీడీపీ నుంచి పోటీ చేసిన రెడ్డి సత్యనారాయణపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కరణం ధర్మశ్రీ 8,737 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2009 కాంగ్రెస్ అభ్యర్థి అవుగెడ్డ రామ్మూర్తినాయుడుపై టీడీపీ నుంచి పోటీకి దిగిన గవిరెడ్డి రామానాయుడు 6,827 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇక 2014, 2019లో టీడీపీ అభ్యర్థి రామానాయుడుపై వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బూడి ముత్యాలనాయుడు వరుసగా 4,761, 16,396 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున బండారు సత్యనారాయణమూర్తి, వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు కుమార్తె ఈర్లె అనురాధ పోటీలో ఉన్నారు. ఇంకా ఇతర పార్టీల తరఫున, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నా...ప్రధాన పోటీ టీడీపీ, వైసీపీ మధ్యే జరగనున్నది.

● మాడుగుల


దొండా శ్రీరామ్మూర్తి


తెన్నేటి విశ్వనాథం


రాణి రమాకుమారిదేవి

విజేతలు, మెజారిటీల వివరాలు

సం.	విజేత	పార్టీ	ఓట్లు	సమీప ప్రత్యర్థి	పార్టీ	ఓట్లు	విజేత మెజారిటీ
1952	బోజంకి గంగయ్యనాయుడు	కేఎల్‌పి	10,525	ఇ.సత్యనారాయణ	కాంగ్రెస్	7,304	3,221
1955	దొండా శ్రీరామ్మూర్తి	పిఎస్‌ఎల్‌పి	18,862	తెన్నేటి విశ్వనాథం	ప్రజాపార్టీ	13,993	4,869
1962	తెన్నేటి విశ్వనాథం	ఇండిపెండెంట్	26,478	దొండా శ్రీరామ్మూర్తి	కాంగ్రెస్	7,893	18,585
1967	రాణి రమణకుమారీదేవి	కాంగ్రెస్	34,561	ఎస్.బి.సత్యనారాయణ	ఇండి	14,304	20,257
1972	బొడ్డు కళావతి	కాంగ్రెస్	26,764	ఎస్.బి సత్యన్నారాయణ	ఇండి	20,420	6,344
1978	కురచా రామునాయుడు	ఇండిపెండెంట్	19,147	గుమ్మాల ఆదినారాయణ	కాంగ్రెస్	18,710	437
1983	రెడ్డి సత్యనారాయణ	తెలుగుదేశం	35,439	బొడ్డు సూర్యనారాయణ	కాంగ్రెస్	18,557	16,882
1985	రెడ్డి సత్యనారాయణ	తెలుగుదేశం	46,104	కురచా రామునాయుడు	కాంగ్రెస్	17,683	28,421
1989	రెడ్డి సత్యనారాయణ	తెలుగుదేశం	48,872	కురచా రామునాయుడు	కాంగ్రెస్	38,788	10,084
1994	రెడ్డి సత్యనారాయణ	తెలుగుదేశం	51,230	కిలపర్తి సూరిఅప్పారావు	కాంగ్రెస్	24,139	27,091
1999	రెడ్డి సత్యనారాయణ	తెలుగుదేశం	53,407	దొండా కన్నబాబు	కాంగ్రెస్	47,576	5,831
2004	కరణం ధర్మశ్రీ	కాంగ్రెస్	50,361	రెడ్డి సత్యన్నారాయణ	తెలుగుదేశం	41,624	8,737
2009	గవిరెడ్డి రామానాయుడు	తెలుగుదేశం	52,762	అవుగెడ్డ రామ్మూర్తినాయుడు	కాంగ్రెస్	45,935	6,827
2014	బూడి ముత్యాలనాయుడు	వైసీపీ	72,299	గవిరెడ్డి రామానాయుడు	తెలుగుదేశం	67,538	4,761
2019	బూడి ముత్యాలనాయుడు	వైసీపీ	78,830	గవిరెడ్డి రామానాయుడు	తెలుగుదేశం	62,438	16,396

చట్టసభల్లో సత్తా చాటిన మహిళలు



ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పలువురు ఎన్నిక... విద్యావంతులే అధికం


అల్లు భానుమతి


రాజాన రమణి


పిన్నింటి వరలక్ష్మి


పురందేశ్వరి


గిడ్డి ఈశ్వరి


కొత్తపల్లి గీత


మణికుమారి


ముత్యాలపాప


ఉమాగజపతిరాజు


వంగలపూడి అనిత


కొట్టగుల్లి భాగ్యలక్ష్మి


జి.మాధవి


భీశెట్టి సత్యవతి

విశాఖ జిల్లా నుంచి ఎందరో మహిళలు చట్టసభలకు ఎన్నికయ్యారు. వీరిలో అత్యధికులకు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా ప్రజా ప్రతినిధులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే చాలా మందికి రెండోసారి పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. వచ్చిన కొద్దిమందిలో అత్యధికులు ఓటమి పాలయ్యారు.

పార్లమెంటు సభ్యులు

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విశాఖ పార్లమెంటు స్థానం నుంచి మొట్టమొదటిసారిగా 1989లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా విజయనగర సంస్థానాధీశుడు ఆనందగజపతి రాజు మొదటి భార్య ఉమాగజపతిరాజు పోటీ చేసి గెలుపొందారు. ఆమెకు మరోసారి పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. ఆ తర్వాత మరో పది సంవత్సరాల తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి 2009లో విశాఖ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. ఆమె కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఉమాగజపతి, పురందేశ్వరిలు మంచి పార్లమెంటేరియన్లుగా పేరు సంపాదించుకున్నారు. 2014 ఎన్నికల్లో అరకులోయ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థినిగా పోటీ చేసిన కొత్తపల్లి గీత విజయం సాధించారు. ఇక 2019లో అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి డాక్టర్ భీశెట్టి సత్యవతి (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ), అరకులోయ నుంచి జి.మాధవి (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ) ఎంపీలుగా ఎన్నికయ్యారు.

అసెంబ్లీ స్థానాల నుంచి...

అసెంబ్లీ ఎన్నికలకు వస్తే 1972లో మాడుగుల నియోజకవర్గం నుంచి బొడ్డు కళావతి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆమెకు విజయనగరం జిల్లాలో పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన ఓటమి పాలయ్యారు. మాడుగుల నియోజకవర్గం నుంచి 1983లో అల్లు భానుమతికి తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చింది. అయితే ఆమె నామినేషను తిరస్కరణకు గురికావడంతో డమ్మీగా వేసిన రెడ్డి సత్యనారాయణ అభ్యర్థి అయ్యారు. 1983లోనే విశాఖ-1 నుంచి గ్రంధి మాధవి తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికయ్యారు. తదనంతర పరిణామాల్లో ఆమె నాదెండ్లకు మద్దతుగా నిలిచారు. 1985లో అసెంబ్లీ రద్దయిపోయింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో అల్లు భానుమతికి అవకాశం లభించి శాసన సభకు ఎన్నికయ్యారు. 1985లోనే విశాఖ-2 నియోజకవర్గం నుంచి రాజాన రమణి ప్రాతినిధ్యం వహించారు. 1989లో విశాఖపట్నం నుంచి ఈటి విజయలక్ష్మికి శాసనసభ్యురాలిగా అవకాశం లభించింది. ఆ తర్వాత 1994లో ఆమెను పరవాడ నియోజక వర్గానికి మార్చడంతో ఓటమి పాలయ్యారు. ప్రొఫెసర్‌గా ఉన్న పిన్నింటి వరలక్ష్మి 1989 ఎన్నికల్లో విశాఖ-2 నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థినిగా పోటీ చేసి, గెలుపొంది శాసనసభలో అడుగు పెట్టారు. మహిళల ప్రాతినిధ్యం సిటీలో ఎక్కువగా ఉండగా రూరల్ జిల్లాలో అంతగా కనిపించలేదు. 2009లో బోళం ముత్యాలపాప నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడిని ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత చాలా ఏళ్లు ఎవరికీ అవకాశం లభించలేదు. 2014 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి వంగలపూడి అనిత, పాడేరు నుంచి గిడ్డి ఈశ్వరి శాసనసభకు ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో పాడేరు నుంచి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. వచ్చే నెలలో జరుగుతున్న ఎన్నికల్లో విశాఖ లోక్‌సభ స్థానానికి బొత్స ఝాన్సీ (వైసీపీ), అరకులోయ స్థానానికి కొత్తపల్లి గీత (బీజేపీ), చెట్టి తనూజరాణి (వైసీపీ), పాయకరావుపేట నుంచి వంగలపూడి అనిత (టీడీపీ), పాడేరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి గిడ్డి ఈశ్వరి (టీడీపీ), మాడుగుల నుంచి ఈర్లె అనురాధ (వైసీపీ) పోటీలో దిగుతున్నారు. వీరిలో విజేతలుగా ఎవరు నిలుస్తారో చూడాలి.

● భీమునిపట్నం (రూరల్)

ప్రచారంపై ఎండ ప్రతాపం!

బయటకు వచ్చేందుకు భయపడుతున్న నేతలు, కేడర్

40 డిగ్రీలు దాటుతున్న పగటి ఉష్ణోగ్రతలు

వేడి నేపథ్యంలో ప్రచారం స్టైల్ మార్చిన పార్టీలు

- ఉదయం 6 నుంచి పది గంటల వరకు, సాయంత్రం నాలుగు తరువాత ప్రచారానికి మొగ్గు
- సభలు, సమావేశాలూ సాయంత్రం వేళల్లోనే

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

గత కొద్ది రోజులుగా పెరుగుతున్న ఎండ తీవ్రత అభ్యర్థుల ప్రచారంపై పడుతోంది. పగటిపూట బయటకు వచ్చేందుకే జనం భయపడుతున్న నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ప్రచారానికి విరామమే మంచిదని అభిప్రాయపడుతున్నారు. దీంతో రాజకీయ పార్టీల నేతలు ప్రచార స్టైల్ మార్చారు. ఉదయం ఆరు గంటలకే ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు పది గంటల తరువాత కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. మళ్లీ సాయంత్రం నాలుగు తరువాతే జనంలోకి వచ్చి ప్రచారం చేస్తున్నారు.

రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రతరమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భరించలేనంత ఎండలు కాస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో వడగాడ్పులు కూడా వీస్తున్నాయి. ఉదయం పదిగంటలకే భానుడు చుర్రుమనిపిస్తుండడంతో ప్రచారం చేసేందుకు పార్టీల నాయకులు, కార్యకర్తలు భయపడుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నేతలు ఉదయం నుంచి రాత్రి పదిగంటల వరకు ప్రచారం చేయడానికే మొగ్గుచూపుతారు. అయితే మండు వేసవిలో ఎన్నికలు కావడంతో అలాంటి ప్రచారాలకు చెక్ పడింది. ఎండలకు తోడు వడగాడ్పులకు రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారింది. పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. దీంతో ప్రచారం చేసేవారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ దెబ్బకు భయపడి అనేక ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు దాటిన తరువాతే పోటీలోని అభ్యర్థులు, కేడర్ బయటకు వచ్చి ప్రచారం సంగతి చూస్తున్నారు. మరికొన్నిచోట్ల ఉదయం ఆరుగంటల నుంచి పదిగంటల వరకు ర్యాలీలు, ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఆ తరువాత పార్టీ కార్యాలయాల్లో ఆయా సామాజిక వర్గాలు, ఇతర వర్గాల నేతలతో సమావేశాలు, సమీక్షలు, అసంతృప్తి నేతలకు బుజ్జగింపులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఎండలో ప్రచారం కోసం వచ్చే నాయకులు, కార్యకర్తలకు అయ్యే ఖర్చు పెరుగుతోందని చెబుతున్నారు. ఎప్పటికప్పుడు శీతలపానీయాలు, ఐస్ వాటర్‌ను వారికి అందించాల్సి రావడం వ్యయ ప్రయాసలకు గురిచేస్తోందని వాపోతున్నారు.

సభలు, సమావేశాలూ సాయంత్రమే

జిల్లాలో ఆయా పార్టీల ముఖ్య నేతల పర్యటనలు, రోడ్‌షోలు, బహిరంగ సభలను కూడా సాయంత్రం వేళలోనే ఏర్పాటు చేస్తున్నారు. ఎండలకు భయపడి ప్రచారం కూడా చేయలేని స్థితిలో పగటిపూట సమావేశాలు పెడితే జనం వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు. ఎండ ప్రభావం ప్రచారంపై పడిందని పలువురు అభ్యర్థులు అంగీకరిస్తున్నారు. మరో 20 రోజులు ప్రచారం చేయాల్సి ఉండడం, ఎండలు మరింతగా పెరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే...

వేసవి ఎండల ప్రభావం ప్రచారంపై పడుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. గాడ్పుల ప్రభావం అంతగా లేకపోయినా రోజుల తరబడి ఎండలు కొనసాగుతున్నందున వాతావరణం వేడెక్కుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలప్రచారం చేసే అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటలలోపే ప్రచారం ముగించాలని, అభ్యర్థులు, అనుచరులు ఎప్పటికప్పుడు తాగునీరు తీసుకోవాలంటున్నారు. ఎండ తీవ్రత నుంచి రక్షణ కోసం తలపై టోపీలు ధరిస్తే వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుందంటున్నారు. ఉదయం పదిగంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లో బయటకు రాకపోవడమే మంచిదంటున్నారు. మధ్యాహ్న సమయంలో రాయలసీమ, కోస్తాలో మారుమూల ప్రాంతాల్లో ప్రచారం చేయవద్దని, తీరప్రాంతంతో పోల్చితే ఈ ప్రాంతాల్లో వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉంటుందంటున్నారు.

